TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

శుక్రవారం జూన్ 21,2024


**కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు**



2







సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం జూన్ 21,2024పేజీలు :8 వెల :రూ 6/-


## ఎన్ని ఇబ్బందులు ఎదురైనా

# అమరావతి ఆగదు

**జగన్ కక్షగట్టి.. దెబ్బతీశారు**

**త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తాం**

**అందరి సలహాలు తీసుకుని కార్యాచరణ ప్రకటిస్తాం**

**తుమ్మచెట్ల తొలగింపుతో రాజధాని పునరుద్ధరణకు శ్రీకారం**

**అమరావతి పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఐదేళ్లపాటు అమరావతిలో జగన్ చేసిన విధ్వంసంపై అధ్యయనం చేస్తున్నామని, ఎంత నష్టం జరిగింది? ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నాం? గతంలో చేసిన నిర్మాణాలు ఎంతవరకు పనికొస్తాయి? భవిష్యత్తు కార్యాచరణేంటి? అన్న అంశాలపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "రాష్ట్రం ఇంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీరు ముఖ్యమంత్రి అయినా ఏం చేయగలరని ఎన్నికల ముందే నన్ను కొందరు ప్రశ్నించారు. నేను పారిపోవడానికి సిద్ధంగా లేనని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటానని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తానని, పూర్వవైభవం తెస్తానని అప్పుడే చెప్పాను. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అమరావతి నిర్మాణాన్నీ పూర్తిచేస్తాం" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధానిలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఐదేళ్లుగా నిలిచిపోయిన పనుల్ని, వైకాపా పాలనలో విధ్వంసానికి గురైన కట్టడాల్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... "ఈ ఐదేళ్లూ పనులు కొనసాగించి ఉంటే అమరావతి నిర్మాణం కొలిక్కి వచ్చేది. కానీ ఎక్కడ వేసిన మట్టి అక్కడే ఉండిపోయింది. 70-80% పూర్తయిన భవనాల పనులు నిలిచిపోయాయి. మరికొన్ని ఇళ్లను తుమ్మచెట్లు కమ్మేశాయి. మిగతా 2 పేజీలో

## భద్రాద్రి కరెంటు భారమే!

**అన్ని థర్మల్ కేంద్రాల కంటే బొగ్గు వినియోగం అధికం**

**యూనిట్ ఉత్పత్తి వ్యయం రూ.6.03**

**భూపాలపల్లిలో అది రూ. 4.89 మాత్రమే**

**కమిషన్‌కు సమాచారమిచ్చిన జెన్‌కో**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

భద్రాద్రి థర్మల్ ప్లాంటులో విద్యుదుత్పత్తి వ్యయం భారీగా పెరుగుతోంది. ఈ ప్లాంటు నిర్మాణంపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్.. విద్యుదుత్పత్తి వ్యయం, బొగ్గు వినియోగంపై సమగ్ర వివరాలను సేకరించింది. కమిషన్‌కు తెలంగాణ జెన్‌కో అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. దేశంలోని పలు థర్మల్ విద్యుత్కేంద్రాలతో పోలిస్తే భద్రాద్రిలో బొగ్గు వినియోగం, కరెంటు ఉత్పత్తి వ్యయం అధికంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భద్రాద్రి ప్లాంటులో ఒక యూనిట్ విద్యుదుత్పత్తికి సగటున రూ.6.03 ఖర్చవుతుందని జెన్‌కో అంచనా. కానీ భూపాలపల్లిలోని కాకతీయ థర్మల్ ప్లాంటులో సగటు ఉత్పత్తి వ్యయం రూ.4.89 మాత్రమే. భూపాలపల్లిలో 500, 600 మెగావాట్ల (మొత్తం 1100 మె.వా.) చొప్పున రెండు ప్లాంట్లున్నాయి. వీటిలో గత ఏడాది (2023-24) 822.44 కోట్ల యూనిట్ల విద్యుదుత్పత్తికి 48.14 లక్షల టన్నుల బొగ్గును మండించారు. భద్రాద్రి ప్లాంటు సామర్థ్యం దాదాపు దానికి సమానంగా 1080 మెగావాట్లయినా..మిగతా 2 పేజీలో

## వేలం లేకుండానే సింగరేణికి

# బొగ్గు గనులివ్వాలి

**-అప్పట్లో కేసీఆర్ వేలంలో పాల్గొనవద్దన్నారు..**

**-అనుయాయ కంపెనీలకు కోల్ బ్లాకులు కట్టబెట్టారు..**

**-వాటిని సింగరేణికే ఇవ్వాలని కేంద్రాన్ని కోరతాం**

**-ఆ సంస్థను నిండా ముంచింది భారాసయే**

**-అఖిలపక్షంతో ప్రధాని వద్దకు.. -భారాస నేతలూ రావాలి**

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

గోదావరి పరీవాహకంలోని కోయగూడెం, సత్తుపల్లి బొగ్గు బ్లాకులను సన్నిహిత పారిశ్రామికవేత్తల కంపెనీలకు అప్పగించేందుకు నాటి సింగరేణి సంస్థ బొగ్గు గనుల వేలంలో పాల్గొనేందుకు సుముఖత వ్యక్తం చేసినా.. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డుకున్నారని భట్టి తెలిపారు.

ఆ కోల్ బ్లాకులను ఏకపక్ష నిర్ణయంతో తమ అనుయాయులైన అరబిందో గ్రూప్ ఆఫ్ కంపెనీ భాగస్వామి ఆరో కోల్ కంపెనీ, శ్రీ అవంతికా కాంట్రాక్టర్స్ (ప్రతిమా గ్రూప్)లకు అప్పగించారని పేర్కొన్నారు.

భట్టి సవాల్ విసిరారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రిని కలుస్తాం

రాష్ట్ర ప్రయోజనాలు, సింగరేణి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున శుక్రవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలుస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఆయన సింగరేణికి న్యాయం చేయాలని కోరారు. మిగతా 2 పేజీలో

## తెలంగాణ గడ్డపై భాజపా పాగా ఖాయం

**ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. 88 స్థానాల్లో గెలుపు**

**'సెల్యూట్ తెలంగాణ'లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా**

**కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం.. సత్కారం**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

శాసనసభ ఎన్నికలు ఎప్పుడు జరిగినా 88 మంది శాసనసభ్యులను గెలిపించుకుని.. తెలంగాణ గడ్డపై భాజపా జెండా ఎగరేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి కార్యకర్త ఈ రోజు నుంచే వచ్చే శాసనసభ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'సెల్యూట్ తెలంగాణ' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు అందరం కూడా ప్రతిజ్ఞ తీసుకుని, ఊరూరా అన్ని వర్గాల ప్రజలను సంఘటితం చేస్తూ ముందుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. భాజపా నుంచి లోక్‌సభకు పోటీ చేసిన 17 మంది అభ్యర్థుల తరఫున, విజయం సాధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, భాజపా కార్యకర్తల పక్షాన తెలంగాణ ప్రజలకు వందనాలు తెలియచేస్తున్నట్లు కిషన్‌రెడ్డి అన్నారు. ఎనిమిది మంది ఎంపీల తరఫున కార్యకర్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో భాజపా 36 శాతం ఓట్లను సొంతం చేసుకుందని, కార్యకర్తలు చేసిన శ్రమతో ప్రజలు ఆశీర్వదించి ఓటేశారని అన్నారు. కేంద్రమంత్రులుగా నియమితులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో కలిసి సంఘీభావం తెలుపుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ, అర్వింద్, లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం నగేశ్, రాకేశ్‌రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, వెంకటరమణారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి వారిని బేగంపేట విమానాశ్రయం నుంచి ర్యాలీగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తోడ్కొని వచ్చారు. వారిద్దరినీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, దళితమోర్చా నేతలు, గిరిజన మోర్చా, యువ మోర్చా, మహిళా మోర్చా నేతలు ఘనంగా సత్కరించారు. తర్వాత కేంద్ర మంత్రులు..

మిగతా 2 పేజీలో






# వేలం లేకుండానే సింగరేణికి బొగ్గు గనులివ్వాలి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

గోదావరి పరీవాహకంలోని కోయగూడెం, సత్తుపల్లి బొగ్గు బ్లాకులను సన్నిహిత పారిశ్రామికవేత్తల కంపెనీలకు అప్పగించేందుకు నాటి భారాస ప్రభుత్వం.. బొగ్గు గనుల వేలంలో పాల్గొననీయకుండా సింగరేణిని నిండా ముంచిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆయన గురువారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. 2021లో సింగరేణి సంస్థ బొగ్గు గనుల వేలంలో పాల్గొనేందుకు సుముఖత వ్యక్తం చేసినా.. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డుకున్నారని భట్టి తెలిపారు. ఆ కోల్ బ్లాకులను ఏకపక్ష నిర్ణయంతో తమ అనుయాయులైన అరబిందో గ్రూప్ ఆఫ్ కంపెనీ భాగస్వామి ఆరో కోల్ కంపెనీ, శ్రీ అవంతికా కాంట్రాక్టర్స్ (ప్రతిమా గ్రూప్)లకు అప్పగించారని పేర్కొన్నారు. ఇందుకోసం భాజపా, భారాసలకు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో లబ్ధి చేకూరిందన్నారు. నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులో కార్యకలాపాలు ప్రారంభించనందున ఆ రెండు కంపెనీలకు ఇచ్చిన బొగ్గు గనుల్ని రద్దు చేసి.. వాటిని వేలం లేకుండా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. క్విడ్ ప్రో కోకు సంబంధించి భారాస నేతలు కేసీఆర్, కేటీఆర్‌లలో ఎవరితోనైనా తాము చర్చకు సిద్ధమని భట్టి సవాల్ విసిరారు.

### రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రిని కలుస్తాం

రాష్ట్ర ప్రయోజనాలు, సింగరేణి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున శుక్రవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలుస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఆయన సింగరేణికి న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే.. బొగ్గు గనులను వేలం లేకుండా సింగరేణికి కేటాయించాలని కేంద్రాన్ని కోరామని గుర్తుచేశారు. అవసరమైతే రాష్ట్రం నుంచి అఖిలపక్ష నేతలను తీసుకుని వెళ్లి ప్రధాని మోదీని కలుస్తామని పేర్కొన్నారు. భారాసకు చిత్తశుద్ధి ఉంటే, అఖిలపక్షంతో కలిసి వచ్చి గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని హితవు పలికారు.

### భారాస నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదం

పదేళ్ల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన భారాస ప్రభుత్వం.. సింగరేణినీ విచ్ఛిన్నం చేసిందని భట్టి మండిపడ్డారు. 2032-33 నాటికి 22 బొగ్గు గనులు మూతపడనుండడంతో సింగరేణి కొత్త గనులను సమకూర్చుకోవాల్సిన అనివార్యత ఏర్పడిందని చెప్పారు. దేశాన్ని పాలిస్తున్న భాజపా.. మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్‌మెంట్ రెగ్యులేషన్ చట్టం (1957)ను 2017న ఫిబ్రవరి 24న పార్లమెంటులో బిల్లు పెట్టి సవరించిందన్నారు. తద్వారా బొగ్గు గనులను ఏ ప్రభుత్వ రంగ సంస్థకూ కేటాయించటానికి వీల్లేకుండా, వేలం ద్వారా కట్టబెట్టే విధానాన్ని తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. అప్పట్లో ఆ బిల్లుకు భారాస ఎంపీలందరూ మద్దతు పలికారని గుర్తుచేశారు. సింగరేణికి గనులు దక్కకపోవటంలో భారాస పాత్ర కూడా ఉందన్నారు.

### కుట్రలు చేసిందే కేసీఆర్

2021 అక్టోబరు 29న వేలంలో పాల్గొనాలని సింగరేణి నిర్ణయించిందని, గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని బొగ్గు గనులను సింగరేణి తీసుకోవద్దంటూ కేసీఆర్ నవంబరు 5న ఆదేశించారని భట్టి తెలిపారు. సింగరేణికి గనులు దక్కకుండా కేసీఆర్ కుట్రలు పన్నారని దుయ్యబట్టారు. తెలంగాణలో బొగ్గు గనులు వద్దని, ఒడిశాలోని బంక్వీ బ్లాక్ బొగ్గు గనుల వేలంలో మాత్రం పాల్గొనాలని కేసీఆర్ అప్పట్లో సూచించారని పేర్కొన్నారు. వేలంలో సింగరేణి పాల్గొనకూడదనుకుంటే.. పక్క రాష్ట్రానికి ఎందుకు పంపించారని ప్రశ్నించారు. పార్లమెంటులో కేంద్రం చట్టం చేయడంలో ముమ్మాటికీ భారాస పాత్ర ఉందని ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు.

### తెలంగాణకు ఊపిరి సింగరేణి

తెలంగాణకు జీవగడ్డ, ఊపిరి సింగరేణి అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బొగ్గు గనుల విషయంలో కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా నైనీ బొగ్గు గనిని వేలంలో పాల్గొనకుండానే సింగరేణికి అప్పగించారని పేర్కొన్నారు. ఈ పద్ధతిలోనే గోదావరి పరీవాహక ప్రాంతంలోని గనులను సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం పక్షాన డిమాండ్ చేశారు. సింగరేణి మైనింగ్ చేయలేని ప్రాంతాల్లో గనుల్నే వేలం వేయాలని డిమాండ్

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అమరావతి ఆగదు

తెలంగాణ గడ్డపై భాజపా పాగా ఖాయం

శాసనసభ ఎన్నికలు ఎప్పుడు జరిగినా 88 మంది శాసనసభ్యులను గెలిపించుకుని.. తెలంగాణ గడ్డపై భాజపా జెండా ఎగరేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు.

%ాబఎశ్రీఅంష్ట్రవం : 21 జీబఅ 2024 03:16 ూూ

ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. 88 స్థానాల్లో గెలుపు

'సెల్యూట్ తెలంగాణ'లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా

కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం.. సత్కారం

ర్యాలీలో అభివాదం చేస్తున్న లక్ష్మణ్, సంజయ్, కిషన్‌రెడ్డి. చిత్రంలో పాల్వాయి హరీశ్‌బాబు, రాకేశ్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,

వెంకటరమణారెడ్డి, ఏవీఎన్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, ఈటల రాజేందర్, గోడం నగేష్, పాయల్ శంకర్ తదితరులు

ఈనాడు - హైదరాబాద్, న్యూస్‌టుడే - బేగంపేట, గన్‌ఫౌండ్రి: శాసనసభ ఎన్నికలు ఎప్పుడు జరిగినా 88 మంది శాసనసభ్యులను గెలిపించుకుని.. తెలంగాణ గడ్డపై భాజపా జెండా ఎగరేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి కార్యకర్త ఈ రోజు నుంచే వచ్చే శాసనసభ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'సెల్యూట్ తెలంగాణ' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు అందరం కూడా ప్రతిజ్ఞ తీసుకుని, ఊరూరా అన్ని వర్గాల ప్రజలను సంఘటితం చేస్తూ ముందుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. భాజపా నుంచి లోక్‌సభకు పోటీ చేసిన 17 మంది అభ్యర్థుల తరఫున, విజయం సాధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, భాజపా కార్యకర్తల పక్షాన తెలంగాణ ప్రజలకు వందనాలు తెలియచేస్తున్నట్లు కిషన్‌రెడ్డి అన్నారు. ఎనిమిది మంది ఎంపీల తరఫున కార్యకర్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో భాజపా 36 శాతం ఓట్లను సొంతం చేసుకుందని, కార్యకర్తలు చేసిన శ్రమతో ప్రజలు ఆశీర్వదించి ఓటేశారని అన్నారు. కేంద్రమంత్రులుగా నియమితులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు.

పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో కలిసి సంఘీభావం తెలుపుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ, అర్వింద్, లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం



నగేశ్, రాకేశ్‌రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, వెంకటరమణారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి

వారిని బేగంపేట విమానాశ్రయం నుంచి ర్యాలీగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తోడ్కొని వచ్చారు. వారిద్దరినీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, దళితమోర్చా నేతలు, గిరిజన మోర్చా, యువ మోర్చా, మహిళా మోర్చా నేతలు ఘనంగా సత్కరించారు. తర్వాత కేంద్ర మంత్రులు.. తమ సహచర ఎంపీలను సన్మానించారు. ర్యాలీ, సత్కార కార్యక్రమాల్లో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎంపీలు డి.కె.అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం నగేష్, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాకేశ్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పి.హరీశ్‌బాబు, రామారావు పాటిల్, పాయల్ శంకర్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ నాయకులు చింతల రామచంద్రారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, నగరానికి చెందిన భాజపా కార్పొరేటర్లు, కిషన్‌రెడ్డి భార్య కావ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. శుక్రవారం జూన్ 21,2024

### అమరావతిపై నిత్యం విషం కక్కారు

అమరావతిపై వైకాపా నాయకులు విషప్రచారం చేశారని, బ్రాండును దెబ్బతీయాలని చూశారని చంద్రబాబు మండిపడ్డారు. "శివరామకృష్ణన్ కమిటీ రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని సూచించింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థిని అడిగినా అమరావతే రాష్ట్రానికి మధ్యలో ఉందని చెబుతారు. అలాంటి అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందన్నారు. సింగపూర్ కన్సార్షియంను, ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ నార్మన్ ఫోస్టర్‌ని తరిమేశారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా.. రాజధాని ఏదంటే చెప్పుకోలేని దుస్థితిలోకి నెట్టేశారు. రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులపై అపవాదులు వేశారు" అని ఆయన మండిపడ్డారు.

### తుమ్మచెట్లు తొలగించాలని చెప్పాను

రాజధాని ప్రాంతమంతా తుమ్మచెట్లు పెరిగిపోయి అడవిలా మారిపోయిందని, ఎక్కడ ఏ నిర్మాణాలు ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి నెలకొందని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకే టెండర్లు పిలిచి తుమ్మచెట్లు తొలగించే పనిని వెంటనే చేపట్టాలని అధికారుల్ని ఆదేశించినట్లు తెలిపారు.

# భద్రాద్రి కరెంటు భారమే!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

వీటిలో గత ఏడాది (2023-24) 822.44 కోట్ల యూనిట్ల విద్యుదుత్పత్తికి 48.14 లక్షల టన్నుల బొగ్గును మండించారు. భద్రాద్రి ప్లాంటు సామర్థ్యం దాదాపు దానికి సమానంగా 1080 మెగావాట్లయినా.. 695.39 కోట్ల యూనిట్ల కరెంటు ఉత్పత్తికే 52.30 లక్షల టన్నుల బొగ్గు వినియోగించారు. కాకతీయ ప్లాంటు కన్నా 20 మెగావాట్లే తక్కువ సామర్థ్యం ఉన్నా.. భద్రాద్రిలో విద్యుదుత్పత్తి మాత్రం 127 కోట్ల యూనిట్లు తగ్గగా.. బొగ్గు మాత్రం 4.16 లక్షల టన్నులు అదనంగా వినియోగమైంది. భద్రాద్రి ప్లాంటులో ఒక యూనిట్ విద్యుదుత్పత్తికి సగటున 750 గ్రాముల బొగ్గును మండించాలి. కాకతీయ ప్లాంటులో 590 గ్రాములే సరిపోతుంది. తెలంగాణలోని అన్ని థర్మల్ విదుత్కేంద్రాల్లో మండించే మొత్తం బొగ్గు లెక్కను తీసుకున్నా సగటున 640 గ్రాముల బొగ్గును మండిస్తుంటే.. భద్రాద్రిలో అంతకన్నా 110 గ్రాములు ఎక్కువగా వినియోగించాల్సి వస్తోంది. దీనివల్లే అక్కడ ఉత్పత్తి వ్యయం యూనిట్‌కు రూ.6.03కి చేరింది. ఇంతకన్నా తక్కువ ధరకే 'భారత ఇంధన ఎక్స్ఛేంజి' (ఐఈఎక్స్)లో కరెంటు లభిస్తోంది. భద్రాద్రి ప్లాంటులో విద్యుదుత్పత్తి వ్యయం అధికంగా ఉండటం వల్ల దాన్ని కొంటున్న 'తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ' (డిస్కం)లపై ఆర్థికభారం భారీగా పడుతోంది.

### నాసిరకం బొగ్గుతో మరింత సమస్య

భద్రాద్రి ప్లాంటుకు నాణ్యత లేని బొగ్గును సరఫరా చేస్తున్నందున పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తి చేయలేకపోతున్నామని తెలంగాణ జెన్‌కో ఇటీవల సింగరేణి సంస్థకు లేఖ రాసింది. ఈ ప్లాంటు పూర్తి సామర్థ్యం 1080 మెగావాట్లలో కనీసం 85 శాతం ఉత్పత్తి జరిగితే సగటు వ్యయం తగ్గి.. రాష్ట్రానికి నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది. బొగ్గు నాణ్యత లేనందున ఉత్పత్తి 70 శాతం వరకు మాత్రమే ఉంటోంది. నిర్వహణ ఖర్చులూ భారీగా పెరుగుతున్నాయి. తరచూ బాయిలర్ ట్యూబుల లీకేజీ, ఇతర సాంకేతిక సమస్యలతో పూర్తిస్థాయి విద్యుదుత్పత్తి సాధ్యం కావడం లేదు. ఈ ప్లాంటు ఉన్న మణుగూరు, కొత్తగూడెం ప్రాంతాల్లోని సింగరేణి గనుల్లో ఉత్పత్తవుతున్న బొగ్గులో బూడిద శాతం అధికంగా ఉంటోంది. సుదూర ప్రాంతాల నుంచి నాణ్యమైన బొగ్గు తెప్పించడానికి ఈ ప్లాంటు వరకూ రైలు మార్గం ఇంకా పూర్తికాలేదు. లారీల్లో రప్పించాలంటే రవాణా ఛార్జీలు తోడై.. ఖర్చు ఇంకా పెరిగిపోతుంది. నాణ్యమైన బొగ్గు రాకపోతే ఈ ప్లాంటు ముమ్ముందు రాష్ట్ర డిస్కంలకు మరింత ఆర్థికభారంగా మారే అవకాశం ఉంది.

# తెలంగాణ గడ్డపై భాజపా పాగా ఖాయం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



రాష్ట్రంలో భాజపా ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు అందరం కూడా ప్రతిజ్ఞ తీసుకుని, ఊరూరా అన్ని వర్గాల ప్రజలను సంఘటితం చేస్తూ ముందుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. భాజపా నుంచి లోక్‌సభకు పోటీ చేసిన 17 మంది అభ్యర్థుల తరఫున, విజయం సాధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, భాజపా కార్యకర్తల పక్షాన తెలంగాణ ప్రజలకు వందనాలు తెలియచేస్తున్నట్లు కిషన్‌రెడ్డి అన్నారు. ఎనిమిది మంది ఎంపీల తరఫున కార్యకర్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో భాజపా 36 శాతం ఓట్లను సొంతం చేసుకుందని, కార్యకర్తలు చేసిన శ్రమతో ప్రజలు ఆశీర్వదించి ఓటేశారని అన్నారు. కేంద్రమంత్రులుగా నియమితులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు.

పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో కలిసి సంఘీభావం తెలుపుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ, అర్వింద్, లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం నగేశ్, రాకేశ్‌రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, వెంకటరమణారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి

వారిని బేగంపేట విమానాశ్రయం నుంచి ర్యాలీగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తోడ్కొని వచ్చారు. వారిద్దరినీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, దళితమోర్చా నేతలు, గిరిజన మోర్చా, యువ మోర్చా, మహిళా మోర్చా నేతలు ఘనంగా సత్కరించారు. తర్వాత కేంద్ర మంత్రులు.. తమ సహచర ఎంపీలను సన్మానించారు. ర్యాలీ, సత్కార కార్యక్రమాల్లో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎంపీలు డి.కె.అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం నగేష్, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాకేశ్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పి.హరీశ్‌బాబు, రామారావు పాటిల్, పాయల్ శంకర్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ నాయకులు చింతల రామచంద్రారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, నగరానికి చెందిన భాజపా కార్పొరేటర్లు, కిషన్‌రెడ్డి భార్య కావ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. శుక్రవారం జూన్ 21,2024

శాసనసభ ఎన్నికలు ఎప్పుడు జరిగినా 88 మంది శాసనసభ్యులను గెలిపించుకుని.. తెలంగాణ గడ్డపై భాజపా జెండా ఎగరేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి కార్యకర్త ఈ రోజు నుంచే వచ్చే శాసనసభ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'సెల్యూట్ తెలంగాణ' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో భాజ కేంద్రమంత్రులుగా నియమితులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు.



అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూన్ 21,2024

## యూరో కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల



అక్షర విజేత గద్వాల బ్యూరో

గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట నందు నూతనంగా డాక్టర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యూరో కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కి డాక్టర్స్ మరియు స్కూల్ స్టాఫ్ డైరెక్టర్స్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు

యూరో కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.

అనంతరం ఎమ్మెల్యే ప్లే స్కూల్ లోని తరగతులను చిన్నపిల్లలకు సంబంధించిన పరికరాలను పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.గద్వాల పట్టణంలో మొట్టమొదటిసారిగా ప్లే స్కూల్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. వైద్య రంగంలో మెరుగైన సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకున్న మీరందరూ చిన్నారులకు నాణ్యమైన ఒక ప్లే స్కూల్ ఏర్పాటు చేయాలని ఆలోచన రావడం అభినందనీయం. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్లే స్కూల్ కు సంబంధించిన తరగతి గదులను ఏర్పాటు చేసి పాఠశాల భయం పోగేట్టేలా చూడాలన్నారు. ఇలాంటి ఇబ్బంది లేకుండా పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే కృషి చేయాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో జెడ్పిటిసి రాజశేఖర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, మురళి , నరహరి శ్రీనివాసులు, రామకృష్ణ శెట్టి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోడిగుడ్ల సలాం, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, జిల్లా సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు మాజీద్, ఆలయం కమిటీ మాజీ చైర్మన్ సతీష్, గద్వాల టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాములు, అన్వర్, పవన్ యూదవ్, ఉరుకుందు, ప్లే స్కూల్ డైరెక్టర్ డా యన్ వి తేజ సాయి, ప్రిన్సిపాల్ లావణ్య , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఏఆర్ కానిస్టేబుల్ నరేష్

అక్షర విజేత సిద్ధిపేట



సిద్దిపేట పట్టణానికి చెందిన మహిళ లక్ష్మక్క పల్లి ఆర్విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి నెగిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ నరేష్, వెంటనే స్పందించి ఆర్విఎం ఆసుపత్రికి వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చికిత్స ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంవత్సరం గురువారం జూన్ 20 వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 94 మంది రక్తదానం చేయడం జరిగింది.

## నులి పురుగుల నిర్మూలనే లక్ష్యం ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

నులి పురుగుల నిర్మూలనే లక్ష్యమని దేవరకొండ %మీూా% నేనావత్ బాలు నాయక్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని బొడ్డుపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మాత్రలను వేశారు. ఆరోగ్య తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం వైద్య అధికారులు పని చేయాలని తెలిపారు. లక్ష్య సాధనతో పాటు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షలకు జిల్లాలో పగడ్బందీగా ఏర్పాటు

అక్షర విజేత సిద్దిపేట





తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షలకు జిల్లాలో పగడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణ కు సంభందించి డిపార్ట్మెంట్ అధికారులు, ఫ్లైయుంట్ స్క్వార్డు, ఐడెంటిఫికేషన్ ఆపిసర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేడ్-2 పరీక్ష ఈనెల 24 నుండి 29వ తేది వరకు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్ష జూన్ 30వ తేదీ నుండి జూలై 4వ తేది వరకు పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ ఎక్సమ్ రోజు రెండు సెక్షన్లవారిగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మధ్యాహ్నం 2:30 నిమిషాల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహణ జరుగుతుంది.జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ 3296 మంది డివిజినల్ అకౌంట్ ఆపిసర్ 1250 మంది అభ్యర్థులు 2సెంటర్ లలో పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో హస్టల్ వెల్ఫేర్ ఆపిసర్ మరియు మరియు డివిజినల్ అకౌంట్ ఆపిసర్ పరీక్షలకు జిల్లాలొ గల 2 సెంటర్ లలో అన్ని ఏర్పాట్లు చెయ్యాలి. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావునా ప్రతి కంప్యూటర్ లో ఒక రోజు ముందు మాక్ టేస్ట్ నిర్వహించాలి. సెంటర్లలో సిసి కెమెరాల పిట్టింగ్, సరిపడా ఫర్నిచర్, టాయ్ లెట్, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ ఇలా ప్రతిది చెక్ చెయ్యాలి. పవర్ కట్ లేకుండా జూన్ 23 నుండి జూలై 4వరకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చెయ్యాలని విద్యుత్ శాఖ అదికారులకు తెలిపారు. కంప్యూటర్ లో పరీక్ష కావునా అనుకొని విపత్తులు ఎదురైన పవర్ కట్ కాకుండా జనరేటర్ల ఏర్పాటు తప్పనిసరి ఉండాలి. అభ్యర్థులు ఉదయం 8:30నుండి 9:30 మధ్యాహ్నం 1:00నుండి 2గంటల మధ్య పూర్తిగా చేక్ చేశాకే సెంటర్ లోపలకి అనుమతిస్తారు. ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ మొబైల్ ఫోన్స్, నార్మల్ గడియారాలు, బంగారు ఆభరణాలు మరి ఇతర ఎలాంటి వస్తువులు లోపలికి అనుమతించబడవు. అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుండి ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని రిసెంట్ పాస్ - ఫోటో అతికించాలి. అభ్యర్థులకు సకాలంలో ఎగ్జామ్స్ సెంటర్ కు చేరే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు, సెంటర్లలో హెల్త్ డెస్క్ తో పాటు ఆశా ఎఎన్ఎం ను ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అధికారులకు తెలిపారు. ఎగ్జామ్స్ సెంటర్ల చుట్టూ 144 సెక్షన్ అమలు చేసి చుట్టూ జిరాక్స్ సెంటర్లు మూసివేసేల చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏఆర్) సుభాష్ చంద్రబోస్ ఆయా సెంటర్ కళాశాల ప్రిన్సిపల్లు విపి రాజు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులను చేర్పించాలి

### విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయి

### చారకొండ బాలుర వసతి గృహంలో విద్యార్థులను చేర్పించాలి

### తల్లిదండ్రులను బతిమిలాడుతున్న సిబ్బంది



అక్షరవిజేత,చారకొండ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాలలో విద్యార్థులను చేర్పించాలని మా బడి లాంటి కార్యక్రమాలు ఉపాధ్యాయులు,సిబ్బందితో విద్యార్థులను చైతన్యపరిచి ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాలలో చేర్పించే విధంగా ఎన్నో విన్నుతమైన కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వ వసతి గృహాలలో అల్పాహారం తో పాటు రెండు పూటలు భోజనం,విద్యార్థులకు ఏకరూప దుస్తులు,షూ,పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,దుప్పట్లు,కాస్మెటిక్స్ తో పాటు నెల వారి ఖర్చులకు సబ్బుల బిల్లు లాంటి వసతులను కనిపిస్తూ అతి గృహాలను బలోపేతం చేస్తుంది ప్రభుత్వం.చారకొండ మండలంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం లో విద్యార్థులను చేర్పించే విధంగా వసతి గృహ సిబ్బంది గురువారం చారకొండ మండలం తో పాటు చంద్రాయన్ పల్లి,గోకారం గ్రామలలో వీధివీధుల్లో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను బ్రతిమిలాడుతూ వసతి గృహంలో చేర్పించాలని 5తరగతి నుండి 10తరగతి వరకు అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు.

## ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాత్రలు పంపిణీ కార్యక్రమంలో.... జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ...



అక్షర విజేత గద్వాల బ్యూరో

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా అల్బెండజోల్ మాత్రలను చిన్నారులకు,విద్యార్థులకు మింగించాలని జిల్లా అధికారులకు జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సూచించారు... గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ హాజరై విద్యార్థులకు నులి పురుగుల అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు... ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో 1 నుంచి 19 ఏళ్ల లోపు విద్యార్థులకు అల్బెండ్‌జోల్ మాత్రలు మింగించాలన్నారు...ఇంటి దగ్గర ఉన్న చిన్నారుల,బాలలను గుర్తించి,అంగన్‌వాడీ, ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలలో విద్యార్థులకు మాత్రలు అందించాలని సరితమ్మ పేర్కొన్నారు....

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు సత్యనారాయణ,ఎల్లప్ప,పులిపాటి వెంకటేష్, నాగేంద్ర యాదవ్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కొటేష్, కౌన్సిలర్లు టి.శ్రీనివాసులు, పూడూర్ కృష్ణ,పద్మ వెంకటేశ్వర రెడ్డి,మనోజ్,జమ్మిచేడు రాము,కొత్త గణేష్, జిల్లా వైద్య అధికారిని డాక్టర్ శశికళ, మధుసూదన్ రెడ్డి, రమేష్, శ్యామ్ సుందర్,పాఠశాల హెడ్ మాస్టర్ ఇమ్మనేయిల్, అంగన్ వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

## శుక్రవారం కాగజ్ నగర్లో యోగా శిబిరం




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పీఎం క్రిడా మైదానంలో ఉదయం 5: 30 %ూవీ% నుండి 7.00 %ూవీ% గంటల వరకు ఉచిత యొగ శిక్షణ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ న్యూట్రేషన్, ఫిట్నస్ ట్రేనర్ సుమీత్ గుప్తా గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. కాగజ్ నగర్ పట్టణవాసులు, యువతీ, యువకులు, మహిళలు, పురుషులు ఈ యోగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మిషన్ భగీరథ పథకం పై ఇంటింటి సర్వే....

### మరికల్ మండల స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్ సింగ్....

అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:





మరికల్:నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యం లో ఇంటింటి కి మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటుచేసిన మంచినీటి నల్లలను పరిశీలించి అధికారులు సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామపంచాయతీ ద్వారా నల్లల ద్వారా మంచినీటి వస్తున్న విషయాన్ని నేరుగా ఇంటి యజమానితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ మరికల్ మండలంలోని అన్ని గ్రామాలలోని మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటుచేసిన మంచినీటి నల్లలను పరిశీలించి వాటి పూర్తి వివరాలను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో మండల ఎంపీడీవో పావని మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విజేత
శుక్రవారం జూన్ 21,2024
హైదరాబాద్
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## ప్రజా పాలన సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మరికల్ ఎంపీడీవో పావని,




మరికల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇట్టి కార్యక్రమాన్ని మరికల్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరికల్ మండల ఎంపీడీవో పావని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ జీరో బిల్లు కేటాయింపు పై గల సమస్యలను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సహాయ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె వివరించారు.జీరో బిల్లు పొందని లబ్ధిదారులు తమ తెల్ల రేషన్ కార్డు ,విద్యుత్ బిల్లు,ప్రజా పాలన దరఖాస్తు రసీదులను తీసుకొని మరికల్ ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన అధికారికి దరఖాస్తు అందజేయాలన్నారు.ఇట్టి అవకాశాన్ని మరికల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## పాఠశాల తనిఖీ నిర్వహించిన, కాంప్లెక్స్ ప్రధమ ప్రదానోపాధ్యాయులు....

### -ప్రధానోపాధ్యాయులు బాల నారాయణ....




అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:
మరికల్ మండలంలోని ఎలిగండ్ల, ప్రాథమికోన్నత పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల నారాయణ సందర్శించారు ఈ విషయమై పాఠశాలలో ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులు కొత్తగా చేరారు మరియు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు దుస్తుల పంపిణీ వివరాలు తెలుసుకున్నారు ఆన్లైన్ లో విద్యార్థుల యొక్క వివరాలు అప్డేట్ చేయాలని విద్యార్థులను రెగ్యులర్ గా బడికి వచ్చేటట్లు ఉపాధ్యాయులు చొరవ చూపాలని, అదేవిధంగా అన్ని పాఠ్యాంశాల పట్ల వారిని సంసిద్ధులుగా చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కన్మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పరిశుభ్రతను పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్,లక్ష్మి, సి ఆర్ పి శివకుమార్, ఉపాధ్యాయులు వెంకట రెడ్డి, హనుమంతు ,రమేష్, కిషోర్, కళ్యాణి, శ్రీనివాసులు, మల్లేష్, శివ చరణ్, ఏ ఎన్ ఎం చంద్రకళ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరం

### ప్రతి ఒక్కరు యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### యోగా గురువు నారాయణ రాథోడ్




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరమని యోగా గురువు నారాయణ రాథోడ్ అన్నారు. గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే ఇన్స్టిట్యూట్ నుండి ఎన్టిఆర్ చౌరస్తా మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు నారాయణ రాథోడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యానికి మించిన సంపద లేదని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండే విధంగా నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు అనంతయ్య, రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ ఎస్ బాలాజీ, కమిటీ సభ్యులు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ పాండు నాయక్, రూప్ సింగ్, మనోహర్, శ్రీనివాస్, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నట్టల మందు పంపిణీ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని 1 సంవత్సరం పిల్లల నుండి19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు నులిపురుగుల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ జెడ్పిటిసి బాబ్యానాయక్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, సత్యం గౌడ్, షేకు హుస్సేన్, తొంటవెంకటేశం, మహమ్మద్, రింగుల ప్రసాద్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భోగ శేఖర్, నర్సాపూర్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు పంబల్ల బిక్షపతి, సూరారం నరసింహులు, చెవిటి బాలరాజ్, జ్ఞానేశ్వర్ గుప్తా, వేటూరి శివకుమార్, గౌ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్, సేనాధిపతి, రవికుమార్, కౌన్సిలర్లు తంగేడుపల్లి ఆంజనేయులు, రామచందర్, నాగరాజు గౌడ్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన అలవాట్లు ఆనందకరమైన బాల్యం.

### మీ పిల్లను నులిపురుగుల నుండి సంరక్షించండి.

### ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి..



అక్షర విజేత జడ్చర్ల.
జడ్చర్ల కేంద్రంలోనీ బాలుర పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు.
సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ...
పిల్లలను నులిపురుగుల నుండి సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. 1-19 సం.ల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతుందన్నారు.
అలాగే తల్లిదండ్రులు పిల్లల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు.
తినే పదార్థాలపై మూతలు పెట్టాలి.పండ్లు మరియు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని అన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అన్ని విధాలుగా సదుపాయాలను కల్పించి, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైనవైద్యం అందిస్తుందని అన్నారు.
ఆగస్టు 15 లోపు 53 వేల మంది ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులకు షులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

## అధ్వానంగా మారిన కల్వర్టులు.

### పట్టించుకోని అధికారులు. పొంచి ఉన్న ప్రమాద ఘంటికలు....






అక్షర విజేత,:మరికల్/ ధన్వాడ
మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని జిన్నారం, కన్మనూర్ గ్రామాలకు వెళ్లే రహదారులు అస్తవ్యస్తంగా మారిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలు ప్రజాసంఘాల నాయకులు అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. ప్రతిరోజు ఇట్టి రహదారిపై వస్తు వెళ్తూ ఉంటారని గుంతలమయం కావడంతో ప్రమాదం పొంచి ఉన్నదని ప్రజాసంఘాల నాయకులు, చూసిన జనాలు అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. అదేవిధంగా నర్వ మండల పరిధిలోని లంకాల నుండి నర్వ మండల కేంద్రానికి వెళ్లే రహదారిలో కల్వర్టులు గండ్లు పడి ప్రమాదకరంగా మారాయని రోడ్డుపై ప్రయాణించే వివిధ గ్రామాల ప్రజలు అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారి మరమత్తు పనులు కల్వర్టుల మరమత్తు పనులు చేపట్టేలా చూడాలని వివిధ గ్రామాల ప్రజాసంఘాల నాయకులు కొత్తగా వచ్చిన నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## ఘనంగా కోకట్ మాధవరెడ్డి జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు నాయకులు




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా బిజేపి పార్టీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం వికారాబాద్ నియోజకవర్గం బిజేపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందుతో పాటు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజీవ్ నగర్ కాలనీలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు, నోట్ బుక్స్, పెన్నులు పంచి వారి మధ్య జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కోకట్ మాధవరెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, సీనియర్ నాయకులు శివరాజ్, పాండుగౌడ్, కేపీ రాజు, వివేకానంద రెడ్డి, రొంపల్లి ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి, ధారూర్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, రాజేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటయ్య, లక్ష్మణ్ అనిల్, మణికంఠ రెడ్డి, వీరేశం తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం లైన్స్ క్లబ్



అక్షర విజేత మందమర్రి
శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో మందమరి లైన్స్ క్లబ్ మరియు కళ్యాణి కానీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పెషల్ బి ఓ డి కార్యక్రమం లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్మన్ మరియు ప్రోగ్రాం చైర్మన్ సోతుకు సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ అనుమండ్ల రాజి రెడ్డి హాజరై మాట్లాడుతూ. మందమరి లైన్స్ క్లబ్ స్థాపించి 13 సంవత్సరాలు, కళ్యాణి కని క్లబ్బు స్థాపించి 3 సంవత్సరాలు అవుతోంది అని ఈ రెండు క్లబ్బులు కలిసి పేద ప్రజలకు చేస్తున్న సేవలను అభినదీస్తూ మరింత సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పేర్కొన్నారు.లైన్స్ క్లబ్ గురించి అవగాహన కల్పిస్తూ సభ్యత్వ నమోదును మరింత పెంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ వెంకటరామిరెడ్డి,దుద్దిల్ల నారాయణ రావు,రీజియన్ చైర్మన్ చెవిటి సుదర్శన్, జేసీ చైర్మన్ ఆడేపు తిరుపతి, డిస్టిక్ చైర్మన్ పోలు శ్రీనివాస్,మందమరి క్లబ్ అధ్యక్షులు ఆగుల్ల తిరుపతి, సెక్రటరీ కొక్కుల మధు,ట్రెజరర్ తవుటం శ్రీనివాస్,కౌట్ల అనిత, సోతుకు రత్న జానకి, కళ్యాణి కానీ అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, సెక్రటరీ నామిని ముత్తయ్య, ట్రెజరర్ సకినాల శంకర్, డొక్కు శ్రీనివాసరావు, పూసల వెంకటరత్నం, సిహెచ్ సుదర్శన్, తాడికొండ లూథర్, బింగి రాజన్న,ఎక్కేటి రాజమౌళి, కొక్కుల కేదారి,చిప్ప సత్యనారాయణ,ఎండి జాకీర్,ఎండి ఇసాక్, చిదురాల సతీష్ తదితరులు పాల్గొన్నారు,

## శాంతి భద్రత విషయంలో ఎవరిని ఉపేక్షించం

### నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్



అక్షర విజేత మహబూబ్ నగర్ బ్యూరో
జిల్లా నూతన ఎస్పీగా జానకీ ధరావత్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.సూర్యాపేట జిల్లా, కోదాడ కు చెందిన ఆమె, 2013 ఐపీఎస్ బ్యాచ్ కు చెందింది. గతంలో ఆమె ఎస్పీ ఇంటెలిజెన్స్, మల్కాజిగిరి, సైబరాబాద్ డీసీపీ, సౌత్ జోన్ డీసీపీ గా బాధ్యతలు నిర్వర్తించారు. సోమవారం వెలువడిన రాష్ట్ర ప్రభుత్వ బదిలీ ఉత్తర్వుల మేరకు ఆమె మహబూబ్ నగర్ ఎస్పీగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ, చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వారి భద్రత, రక్షణే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ, భరోసా కలిగే విధంగా పోలీసింగ్ ఉంటుందని ఆమె అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా, చట్ట వ్యతిరేక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆమె పోలీస్ అధికారులను ఆదేశించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్



అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కోణమైన లింగం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు జుట్టు సుధాకర్, బోయిని లక్ష్మణ్, బాలస్వామి,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
–రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తెలిపారు.గురువారం ఐ డి ఓ సి లోని తన ఛాంబర్ లో క్రీడా పాఠశాలలకు సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎనిమిది నుంచి తొమ్మిది ఏళ్లలోపు బాలబాలికలు క్రీడా పాఠశాలల్లో నాలుగవ తరగతిలో చేరేందుకు గద్వాలలోని ఇండోర్ మైదానంలో ఈనెల 28న జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లో ఉన్న స్పోర్ట్స్ పాఠశాలలో చేరేందుకు విద్యార్థులు 01.09.2015 నుండి 31.08.2016 మధ్యన జన్మించిన వారు మాత్రమే అర్హులని అన్నారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రము, మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్టు, కుల దృవీకరణ పత్రము, ఒరిజినల్ తో పాటు రెండు జతల జిరాక్స్ కాపీలతో పాటు 10 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, స్టాండింగ్స్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, 6%శ%10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 28న ఉదయం 8:00 గంటల వరకు సంబంధిత ధ్రువపత్రాలతో ఇండోర్ స్టేడియంలోని జిల్లా యువజన, క్రీడల అధికారికి రిపోర్టు చేయాలన్నారు. ప్రతి మండలం నుంచి కనీసం 15 నుండి 25 మంది బాలబాలికలు ఎంపిక పోటీలకు వచ్చేలా సంబంధిత మండల విద్యాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు జూలై నెలలో రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్కడ ఎంపికైన విద్యార్థులకు క్రీడా పాఠశాలల్లో నాలుగవ తరగతిలో ప్రవేశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఇందిర, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి బి. ఎస్. ఆనంద్, ఎస్. జి. ఎఫ్. జిల్లా కార్యదర్శి జితేందర్, ఎం. ఈ. ఓ. సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయం సబ్ కలెక్టర్ గా మార్పు ఉత్తర్వులు జారీ

అక్షర విజేత:అచ్చంపేట
రాష్ట్రవ్యాప్తంగా పలు ఆర్డీఓ కార్యాలయాలను సబ్ కలెక్టర్ కార్యాలయంగా మార్పు చేస్తూ, పరిపాలన సౌలభ్యం కోసం మరింత ప్రజలకు చేరువగా ఉండేలా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి బుధవారం అందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేసింది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయం సబ్ కలెక్టర్ గా మారుస్తూ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.అందుకు సంబంధించిన జీవో నెంబర్ 384 ప్రభుత్వం జారీ చేసింది. గత ప్రభుత్వంలో అచ్చంపేట నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీ తదుపరి డివిజన్ కేంద్రంగా ప్రకటించింది.నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంగా మార్చడంతో ప్రజలకు పరిపాలన మరింత చేరుతుంది .రాష్ట్రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో ఆర్డీవో కార్యాలయా 15 సబ్ కలెక్టర్ కార్యాలయాలుగా నాగర్ కర్నూల్ ప్రకటించింది. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, కాటారం, కామారెడ్డి, బాన్సువాడ, కల్లూరు, కాగజ్నగర్, బెల్లంపల్లి, మిర్యాలగూడ, దేవరకొండ, బైంసా, బోధన్, నారాయణఖేడ్, తాండూర్ లతోపాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని ప్రభుత్వం సబ్ కలెక్టర్ కార్యాలయాలుగా మారుస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ విషయంపై అచ్చంపేట ఆర్డీఓ మాధవిని దిశ వివరణ కోరగా. వాస్తవమే ప్రభుత్వం ఇతరులు జారీ చేసిందని వారం రోజుల్లో ఐఏఎస్ అధికారి నియామకం జరుగుతుందన్నారు.హర్షం వ్యక్తం చేసిన అచ్చంపేట ప్రజలు.అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రభుత్వం సబ్ కార్యాలయంగా మార్పు చేయడంపై అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలకు మరింత చేరువగా పరిపాలన సౌలభ్యం మెరుగు పడుతుందని అచ్చంపేట ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : చికిత్స నిమిత్తం ధర్మోరా బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మోర్తాడ్ మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన లక్ష్మీ దీపక్ అనే వ్యక్తి కాలికి వెరీ కోస్ సర్జరీ చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స నిమిత్తం పూర్తిస్థాయి డబ్బులు లేకపోవడం, పేద కుటుంబానికి చెందిన వారు కావడం వల్ల, బాధిత లక్ష్మీ దీపక్ కుటుంబ సభ్యులు, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని మోర్తాడ్ లోని ప్రజా నిలయ భవనంలో సంప్రదించి తమ గోడును రోధిస్తూ వెళ్ళ బోసుకున్నారు. దీంతో కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్ష పదివేల రూపాయల ఎల్ఓసి ని అందజేశారు. చికిత్స నిమిత్తం బాధిత లక్ష్మీ దీపక్ కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేవరకొండ పట్టణ ప్రజలకు తాగు నీటి కొరత రాకుండా చూడాలి.









అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ పిలుపుమేరకు మిషన్ భగీరథ నీటి శుద్ధి చేసే పంపు హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. దేవరకొండ ప్రజలకు 24 గంటలు త్రాగునీరు అందించేలా అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఎక్కడ కూడా త్రాగునీటి సమస్యలు నా దృష్టికి రావద్దని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్య తలెత్తకుండా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



కొండపాకజూన్20అక్షర విజేత
కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద గల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో వ్యవసాయ శాఖ అధికారులు విజిలెన్స్ అధికారులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. గజ్వేల్ వ్యవసాయ శాఖ ఏడిఏ బాబు నాయక్ ఏవో ప్రియదర్శిని విజిలెన్స్ అధికారి రమేష్ ఏ ఈ ఓ రమ్యశ్రీ తో కలిసి పరిశీలించారు. బిల్లులను రికార్డులను చూశారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని నకిలీ విత్తనాలు విత్తనాలు అమ్మకూడదని హెచ్చరించారు ఇన్వాయిస్ తో పాటు కంపల్సరీ పిసీలు ఉండాలని సూచించారు నకిలీ విత్తనాలు అమ్మినచో పిడి యాక్ట్ కేసులు చేస్తామని హెచ్చరించారు స్టార్ బోర్డ్ స్టాక్ ట్విస్టర్స్ తప్పకుండా అప్డేట్ చేయాలని సూచించారు

## కాగజ్ నగర్లో రక్తదాన శిబిరం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ లోని సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం అధ్వర్యంలో జేకే గ్రూప్ వ్యవస్థాపకుడు హరిశంకర్ సింఘానియా జన్మదినం సందర్భంగా గురువారంరక్తదాన శిబిరం నిర్వహించారు. మిల్లు వి పిఎకే మిశ్రా, సీజీఎం సురేందర్ బియాని, జీఎం ఎంఎస్ గిరి, డాక్టర్ నయిం హైమద్ ఖాన్ పాల్గోని మాట్లాడారు. రక్తదానంతో ఒక నిండు జీవితాన్ని కాపాడిన వారవుతారని, ప్రతీఒక్కరు రక్తదానం చేయాలన్నారు. శిబిరంలో మొత్తం 150 మంది రక్తం దానం చేశారు.

విజేత
శుక్రవారం జూన్ 21,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION


## ఏంఎస్ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**-కుళ్ళిపోయిన చికెన్ నిల్వ ఉంచిన మాంసము**
**-ప్రాణంతకరమైన టెస్టింగ్ సాల్ట్, కలర్స్ స్వాధీనం**
**-ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన రైస్, గ్రేవీ పదార్థాలు**






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కొరడా ఘులుపిస్తున్నారు. గురువారం నిజాంబాద్ నగరంలోని వినాయక నగర్ ప్రాంతంలో గల ఎమ్మెస్సార్ బార్ అండ్ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారి తారా సింగ్ నాయక్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఫ్రిజ్లో నిల్వ ఉంచిన చికెన్, కొన్ని రోజుల క్రితం వండిపెట్టిన చికెన్ లెగ్ పీస్ లు, ప్రాణాంతకరమైన టెస్టింగ్ సాల్టు కలర్స్, ఇతర ఆహార పదార్థాలను పొడిసేట్టి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా ఐదు రోజుల క్రితం వండి ఫ్రిజ్లో నిల్వ ఉంచిన గ్రేవ్ ను, ఆహార పదార్థాలను చెత్తబుట్టలో వేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి టి.నాయక్ హెచ్చరించారు. రెస్టారెంట్లు హెూటల్లు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు పరిశుభ్రత పాటించాలని కాలం చెల్లిన ఆహార పదార్థాలు వాడితే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఐ.ఫోన్ ను తిరిగి అప్పగించిన ఎస్సై



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన భోగా రాము అనే యువకుడు గత సంవత్సరం ఆగస్టు నెలలో ఫోన్ పోగొట్టుకున్నారు. పోగొట్టుకున్న ఫోన్ విషయమై మోర్తాడ్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై జి. అనిల్ కుమార్ కు భోగ రాము అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. మోర్తాడ్ ఎస్సై పోయిన సెల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఎస్సై సెల్ ఫోన్ ఎక్కడుందో కనుక్కొని తిరిగి తెప్పించి, పోగొట్టుకున్న భోగా రాముకు ఐ ఫోన్ ను మోర్తాడ్ ఎస్సై జి.అనిల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కి ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు భోగ రాము కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాక్లూర్ సొసైటీ భవిష్యత్ పై నీలినీడలు

**-అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయిన పాలకవర్గం**
**-వచ్చే సీజనులో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కష్టమే**
**-ఐకెపి కి ఇచ్చేందుకు గ్రామస్తుల సుముఖత**

అక్షర విజేత, మాక్లూర్ : జిల్లాలో అతిపెద్ద సొసైటీగా పేరుగాంచిన మాక్లూర్ సహకార సంఘం భవితవ్యంపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి.అనేక మంది సభ్యులతో ఏర్పడి ఎన్నో సేవలందించిన సొసైటీ ఇటీవల కాలంలో అవినీతి మరకలతో మసకబారుతుంది.పాలకవర్గాలపై వస్తున్న అవినీతి బాగోతంతో సభ్యుల్లో ఆందోళన నెలకొంటుంది.దశాబ్దాల కాలం పాటు రైతులకు అందించే జీలుగ,విత్తనాలు,ఎరువుల విక్రయంతో పాటు కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చే లాభాలతో వసతుల కల్పన చేపట్టాలి.సొసైటీ పరిధిలో అక్కడక్కడ చిన్న గోదాముల ఏర్పాటు చేసినా కనీస వసతులు లేవు.అయితే ఇటీవల కాలంలో ఎరువుల విక్రయాల డబ్బులతో పాటు కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చే లాభాలల్లో అక్రమాలు జరిగాయంటూ సొసైటీ డైరెక్టర్లే అధికారులకు ఫిర్యాదులు చేశారు.దీంతో విచారం చేపట్టిన అధికారులకు విస్తుపోయే నిజాలు ఎలుగులోకి వచ్చాయి.అరకోటికి పైగా భారీ కుంభకోణం జరిగిందని నిగ్గు తేల్చారు.దీంతో ఒక్కసారిగా సొసైటీ పాలక వర్గం అక్రమాలు బయటకు వచ్చాయి.దీంతో సంఘంలో సభ్యులు పాలక వర్గంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అవినీతికి పాల్పడిన వారినుంచి డబ్బులు తొందరగా రికవరీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.డబ్బులు కజేసిన కొందరు పరారీలో ఉండటం అవినీతి బాగోతానికి అద్దం పడుతోంది.నాకింత, నీకింత అన్న చందంగా పాలకవర్గంలోని కొందరు సాగించిన వికృత క్రీడ వల్ల సొసైటీ మనుగడ ప్రశ్నార్థకంలో పడింది.

కొనుగోలు కేంద్రాలు లేనట్లేనా?

ఈ సారి వానాకాలం సీజన్లో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సొసైటీ ఆధ్వర్యంలో నెలకొల్పడం కష్టంగా కనిపిస్తుంది. గ్రామస్తుల తీర్మానం ఉంటేనే అది సాధ్యమవుతుంది. కానీ అభివృద్ధి లేకుండా అవినీతికి పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ఈ సారి మహిళ స్వయం సంఘాల వారికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అప్పగించాలనే అభిప్రాయానికి వస్తున్నారు. సోసైటి పాలక వర్గాలపై నమ్మకం పూర్తిగా పోయిందని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పిటికైన బాధ్యులపై చర్యలు తీసుకుని సోసైటీని కాపాడాలని కోరుతున్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా వెంటదివెంట పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. డిచ్పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత రెవెన్యూ అధికారులతో పాటు, ఆపరేటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి అని ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో పరిష్కరించాలని గడువు విధించారు. తహసిల్దార్ స్థాయిలో  పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్ , పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయి  విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలని అన్నారు. ఆయా గ్రామాల వారీగా దరఖాస్తులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వాటి పరిష్కారంలో తాత్సారానికి తావులేకుండా చూడాలన్నారు. నిర్ణీత గడువులోపు ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిచ్పల్లి తహసీల్దార్ ప్రభాకర్, ఆర్.ఐ ప్రభురాజ్, కార్యాలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



అక్షర విజేత జింకల్ నియోజకవర్గ%శీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిచ్కుంద, మద్నూర్, జుక్కల్ మండల స్థాయి నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు .. బీ ఈ సమీక్షా సమావేశాలలో పార్టీ యొక్క నిర్మాణం మరియు సమస్యల పట్ల చర్చించారు..
క్షత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా  ప్రణాళికలతో పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని చెప్పారు..పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే విధంగా కార్యకర్తలను ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు..

## నూలి పురుగు మందు పిల్లలను ఆరోగ్యవంతులుగా ఉపయోగపడుతుంది



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ గ్రామంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో ఆరు సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు గల విద్యార్థులకు నూలి పురుగు మందులను, ఏ.ఎన్.ఎంలు, ఆశ వర్కర్లు వేస్తున్నారు. నూలి పురుగు మందు వేయడం వల్ల విద్యార్థులు, విద్యార్థినిలు, పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని, 6 నుండి 15 సంవత్సరాలలోపు ప్రతి విద్యార్థి ప్రతి పిల్లల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు నూలి పురుగు మందు వేయించుకోవడానికి ముందుకు రావాలని, తమకు సహకరించాలని, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దండు గంగాధర్, ఉపాధ్యాయురాలు సరోజా దేవి, ఆశ వర్కర్ లతా, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మోర్తాడ్ గ్రామవృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కం అశోక్ మాట్లాడుతూ తాను బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఇక నుండి తన పుట్టిన రోజున పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు. అంతేగాకుండా ఇటు కాంగ్రెస్ నాయకుడిగా, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి తో పాటు, పైరవులకు, విత్తనాలకు పోకుండా అన్ని వర్గాల ప్రజలకు సునీల్ కుమార్ రెడ్డి సహకారంతోకాంగ్రెస్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తానన్నారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సతి సమేతంగా వెళ్లి శ్రీ స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి మీసేవ కార్యక్రమాన్ని మొదలు చేసినట్లు ఆయన ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట సాగు పొలమునుపరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు -వ్యవసాయ అధికారి బాబు నాయక్



కొండపాక జూన్20అక్షరవిజేత
పచ్చి రొట్ట పంట సాగుతో నేల సారవంతమవుతుందని వ్యవసాయ శాఖ గజ్వేల్ డివిజన్ ఏ డి ఏ బాబు నాయక్ అన్నారు గురువారం కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో రైతులు సాగు చేసిన జీలుగా పచ్చిరొట్ట పంటను పరిశీలించారు. జీలుగతో సారవంతం కావడంతో పంటల దిగుబడి పెరుగుతుందన్నారు.అలాగే భూమిలోనత్రజని పోషకాలు నేరుగా మొక్కకు చేకూరుతుందన్నారు. పంట బలంగా వస్తదని జీలుగా పెరిగినాక బూరద పొలంలో కలియ అప్పుడు భూమిలో కలసిపోయి సారవంతం పెరుగుతుంది సూచించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారిని ప్రియదర్శిని, ఏఈఓ రమ్యశ్రీ, రైతులు ఉన్నారు.

## సాఫీగా పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### -అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆయా పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ నెల 24 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వెల్ఫేర్ ఆఫీసర్ల నియామక రాత పరీక్షతో పాటు, ఈ నెల 30 నుండి జూలై 04 వరకు కొనసాగనున్న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో గురువారం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. అలాగే ఈ నెల 23 నిర్వహించనున్న నీట్ పీ.జీ ఎగ్జామ్ ఏర్పాట్లపై సమీక్ష జరుపుతూ, అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షలో నిర్ణీత తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. నీట్ పీ.జీ ఎగ్జామ్ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షలు సాఫీగా కొనసాగేలా సంబంధిత అధికారులతో పాటు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ చికిత్సకు ఏఎంఎంలను ఏర్పాటు చేయాలని, సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ కేంద్రాలు మూసివేయించాలన్నారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున అభ్యర్థులు కనీసం రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షల నిర్వహణ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ శ్రీనివాస్, కలెక్టరేట్ పరీక్షల విభాగం పర్యవేక్షకుడు పవన్, ఆర్టీసీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆల్బెండజల్ మాత్రలు వేయించండి

### జాతీయ నులిపురుగుల నివారణదినోత్సవం





అక్షరవిజేత,చారకొండ: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చారకొండ మండలంలో 1-19 వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.చారకొండ మండల కేంద్రం తో పాటు గ్రామాలలో అంగన్వాడీ ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు,నర్సులు పాఠశాలలు అంగన్వాడి కేంద్రాల్లో నట్టల నివారణ కొరకు పిల్లలకు మాత్రలు వేశారు.చంద్రాయన్ పల్లి అంగన్వాడీ కేంద్రం తో పాటు,ప్రాథమిక ఉన్నత పాఠశాల లో అంగన్వాడి ఉపాధ్యాయురాలు జూలూరి భాగ్యమ్మ,ఆశా కార్యకర్త సిలికేశ్వరం లోకమ్మ విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజల్ మాత్రలు వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు అప్పిసు లక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు జూలూరి వెంకటరమణ, ఉపాధ్యాయులు దేవేందర్,మండలంలో అంగన్వాడి సూపర్వైజర్లు,నర్సులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాధారణ సర్వసభ్య సమావేశం...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: మెదక్ జిల్లా పెద్దశంకరపేట మండల కేంద్రంలో పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు వాడి వేడిగా సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు . సమావేశంలో పెద్ద శంకరంపేట మండలంలోని పలు శాఖల అధికారులతో సమీక్షించారు. విద్యుత్ .అధికారుల పనితీరుపై పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు నిలదీశారు గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం మరియు రైతుల మరమ్మతు పనులు సక్రమంగా నిర్వహించకపోగా అధికారి సభకు గైర్హాజర్ కావడంతో ఎం.పీ.డీ.వో .గారిని మెమో జారీ చేయమని కోరారు . మండలంలోని పలు సబ్ స్టేషన్ సక్రమంగా పనిచేయని ఆపరేటర్లను వేరే మండలాలకు ట్రాన్స్ఫర్. చేయమని ఏ ఈ శ్రీకాంత్ ను ఆదేశించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని విమర్శించే తీరుగా విద్యుత్ శాఖ అధికారులు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గత పాలకుల గడువు ముగియడంతో ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా వారికి శాలువాలతో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మండల ఎంపీపీ జంగం శ్రీనివాస్. వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా. ఎమ్మార్వో గ్రేసి బాయ్. మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి. సీనియర్ నాయకులు బక్క రెడ్డి. ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్. సురేష్ గౌడ్. రాజు నాయక్. నాయకులు నారా గౌడ్. రాయిని మధు, సంగమేశ్వర్ సెట్. కుంట్ల రాములు. పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## బాలికల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యా అధికారి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహణ, అధ్యాపకుల పనితీరు సమీక్షించి ప్రిన్సిపల్ ను, సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో ఇదే విధంగా కళాశాలను అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని ఆకాంక్షించారు. 2023-24 విద్యా సంవత్సరంలో నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. వెయ్యి మార్కులకు గానూ అత్యధికంగా రెండవ సంవత్సరంలో 971 మార్కులు బిపీసీ విద్యార్థిని అయేష ఫాతిమా సాధించగా, ఒకేషనల్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ లో 500 మార్కులకు గాను 494 మార్క్ లు సాధించడం పట్ల జిల్లా ఇంటర్ విద్య అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. బాలికల కళాశాల జిల్లాలో మంచి ఫలితాలు సాధించడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. బాలికల కళాశాలలో గత సంవత్సరం 1100 పై చిలుకు విద్యార్థులతో కళాశాలను ప్రిన్సిపాల్ సమర్థవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి అభినందించారు. కళాశాలలో అన్ని సబ్జెక్టులను బోధించడానికి అధ్యాపకులు ఉండడంతో పాటు ప్రయోగశాలలు, లైబ్రరీ, ఫర్నిచర్, మంచినీటి వసతి, మరుగుదొడ్లు, అధునాతన భవనాలతో బాలికల కళాశాలలో తరగతుల నిర్వహణ పట్ల జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలలో అడ్మిషన్లు పొంది ప్రభుత్వ ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అధ్యాపకులు మరింత ఉత్సాహంతో పని చేస్తూ తమ లక్ష్యాన్ని మించి ఫలితాలను సాధించడానికి కృషి చేయాలని ఆదేశించారు. అధ్యాపకుల పని తీరుతో పాటు కళాశాల కార్యాలయ సిబ్బంది, ఫైళ్ళ నిర్వహణ పనితీరును అభినందించారు. సమావేశంలో వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను మరింత పెంచేందుకు ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పదవ తరగతి పాస్ అయి వచ్చిన ప్రతి విద్యార్థినికి అడ్మిషన్ ఇవ్వడానికి సిబ్బంది అందుబాటులో ఉంటారని కళాశాల ప్రిన్సిపాల్ నుస్రత్ జాహన్ తెలియజేశారు. అధ్యాపకులు, సిబ్బంది తనకు పూర్తి స్థాయి లో సహకరిస్తూ కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పాలనలో.... సజనా పూర్ గ్రామ ప్రజలకు, నూతన ఆర్టీసీ బస్సు సౌకర్యము,

### -పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి,





అక్షర విజేత, మరికల్/ ధన్వాడ: మరికల్:నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని సజనాపూర్ గ్రామానికి నారాయణపేట డిపో నుండి నూతన ఆర్టిసి బస్సును ప్రారంభించిన నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి ఆధ్వర్యం లో గురువారం ప్రారంభించారు. అనంతరం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో పేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి శాలువాల తో పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం లో జిల్లా కలెక్టర్



కొండపాక జూన్20అక్షరవిజేత

వ్యక్తిగత పరిశుభ్రత తో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం కొండపాక మోడల్ స్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు.1-19 వయసు గల పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా శరీరంలో ఉన్న పరాన జీవులైన నులిపురుగులు నిర్మూలించబడతాయన్నారు. నులిపురుగుల వలన ఏర్పడే అనారోగ్య సమస్యల నుంచి పిల్లలు రక్షించబడతారని దానితో పిల్లల్లో శారీరక ఎదుగుదల, మానసిక ఎదుగుదల, రక్తహీనత పోషకాహార లోపం నివారించబడి చదువులో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించిన మేరకు 2,38,559 పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను అందించనున్నట్లు తెలిపారు.

ప్రజలందరి సహకారంతో సిద్దిపేట జిల్లాను రక్తహీనత రహిత జిల్లాగా మార్చవచ్చున్నారు.

ఒకవేళ ఎవరైనా పిల్లలు ఈరోజు మాత్ర తీసుకోని ఎడల మళ్లీ మాపప్ డే 27 న రోజున అందించబడతాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ రాణి మాట్లాడుతూ నులిపురుగుల నివారణలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమైనదని పిల్లలు ఆరు బయట ఆడుకున్నప్పుడు పాదరక్షలు ధరించాలని,

భోజనం చేసే ముందు, మల విసర్జన ద్వారా చేతులను శుభ్రం చేసుకోవాలని ఆహార పదార్థాల పైన మూతలు ఉంచాలని ,మల మలవిసర్జనకు తప్పనిసరిగా మరుగుదొడ్డిని వాడాలని, పిల్లలు గోర్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలని పిల్లలకు అవగాహన కలిగించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ శ్రీనివాస్ ,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి, మండల పరిషత్ అధ్యక్షులు అనసూయ కనక రాములు , ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వన్నీసా, ఏఓ రవీందర్ రెడ్డి , హెచ్ ఈ సత్యనారాయణ ,సి సి డేనియల్ , మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైనీ ఉద్యాన అధికారులకు ఆయిల్ పామ్ పై శిక్షణ



అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )

తెలంగాణ ప్రభుత్వం చెందిన ఈ మధ్యకాలంలో ఎంపికైన ఉద్యాన అధికారులకు ఆయిల్ పామ్ నర్సరీ సాగు మరియు డ్రిప్పు నిర్వహణపైన అవగాహన కార్యక్రమం మర్కుక్ గ్రామంలోని జీవన్ రెడ్డి పొలం లోపల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ మాట్లాడుతూ

రైతులు ఆరుగాలం శ్రమించి ఆదాయం కోసం ఆరు నెలలైనా వేచి చూడాలి. కొన్నిసార్లు పంట చేతికందే సమయంలో అకాల వర్షాలు కురిసి రైతాంగం నష్టపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి నెలా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయితే ఆ రైతుకు కలిగే సంతోషమే వేరు. ఇప్పుడు ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో ఆశించిన ఆదాయం చేతికి వస్తోంది అని తెలిజేశారు. మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ ద్వారా నీటితో పాటు ఎరువులను ఎలా వాడాలో తెలియజేశారు. ఎరువుల వినియోగం సామర్థ్యం 90 నుండి 95 శాతం ఉంటుంది అని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి శంకర్ , ఉద్యాన అధికారి సౌమ్య , విస్తరణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్, రైతులు పాల్గొన్నారు.

విజేత
శుక్రవారం జూన్ 21,2024






# ప్రతి విద్యార్థికి నులి పురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్ర వేయించాలి

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకు ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని తెలంగాణా రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.
గురువారము సంగం లక్ష్మి బాయి బాలికల ఉన్నత పాటశాల నందు ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై ఎక్కువ ప్రాదాన్యత ఇస్తుందని , ప్రవేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వపాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.విద్యార్థులు చదువులో నైపుణ్యత, క్రీడలలో ప్రతిభను చాటాలన్నారు,బాలికలు ఆరోగ్యం విషయంలో జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. బాలికల రక్షణ కోసం కంపౌండ్ వాల్ నిర్మాణం, స్కూల్ నందు మౌలిక సదుపాయాలు కలిపించి , హాస్పిటల్స్ ఏర్పాటు చేసి వికారాబాద్ జిల్లా ను అభివృది పథంలో ఉండేలా చేస్తామన్నారు.
విద్యార్థులు అందరు విద్యలో ముందుండాలని , ఫుడ్ విషయం లో ఏవైనా సమస్యలు ఏర్పడితే అధికారుల దృష్టికి తెవాలన్నారు. నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించుకోవాలని అన్నారు. సంవత్సరం లో రెండుమార్లు ఈ మాత్రలు వేస్తారని, జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ హాస్టల్ లలో, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. ఈ రోజు మిస్సయిన వారికి తిరిగి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అందరు బాగా చదువుకొని రాజకీయంగా, అధికారిగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పీచ్ ఇవ్వగా ఉపాధ్యాయులను , పిల్లలను అభినందించారు.
మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, చదువుతో పాటు చేతులు సుబ్రపరుచుకోవడం ,పరిసరాల పరిసుబ్రత పాటించాలని, బాలికలు అందరు మాత్రలు వేసుకొని ఆరోగ్యంగా ఉండాలని, లక్ష్యం తో బాగా చదివి ముందుకెళ్ళాలని అన్నారు. అధికారులు
ఈ సందర్భంగా జాతీయ నులి పురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలను సభాపతి తో కలిసి విద్యార్థులకు వేశారు.
ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్యా వైద్యాదికారి పల్వన్ కుమార్, ప్రిన్సిపాల్ రమణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్తులు ప్రజా ప్రతి నిధులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం లేదని లబ్ధిదారులు తాళాలు పగులగొట్టి చొరబడ్డారు.

**ఎవరు వెళ్లిన రూమ్ కి వారి పేరు రాసుకున్నారు.**

**150 మంది లబ్ధిదారులు ఆందోళన.**

**నిరుపేదల లబ్ధిదారుల దరఖాస్తులను తీసుకొని కలెక్టర్కు పంపుతాను అన్న తహసిల్దార్ రజనీకుమారి.**



అక్షర విజేత. రామయంపేట

కదం తొక్కిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, ఎదురుచూపులు జరిగిపోయాయి రూములలో జొరపడం,54 డబుల్ బెడ్ రూమ్ లకు 150 మంది లబ్ధిదారుల ఆందోళన,,, అలాట్మెంట్ లేకుండానే రూముల తాళాలు పగలగొట్టి పేద లబ్ధిదారులు, పట్టించుకోని ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలు,సంఘటన స్థలానికి సీఐ పోలీస్ సిబ్బంది,,, అక్రమంగా చొరబడిన బలవంతంగా కాళీ చేయించిన పోలీసులు,లబ్ధిదారుల దరఖాస్తులను తీసుకొని కలెక్టర్ కు పంపించాను అన్న ఎమ్మార్వో,ఎవరిపై కేసులు బుక్ చేయం సీఐ వెంకటరాజా గౌడ్ రామాయంపేట జూన్ 20 రామాయంపేట మండలంలోని ఇల్లు దక్కనిపేద లబ్ధిదారులు గురువారం మూకుమ్మడిగా కదం తొక్కారు. ఎన్నాళ్ళుగా ఎన్నేళ్లుగా ఎదురుచూపులు చూస్తున్నామని అర్హులైన పేద లబ్ధిదారులను అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూంలో తాళాలు పగలగొట్టి ప్రవేశించడం పట్టణంలో సంచలనం సృష్టించింది గందరగోళంలో సుమారు 54 డబుల్ బెడ్ రూమ్ లోఅన్ని చెప్తుంది 150 మంది పేద లబ్ధిదారులు తాళాలు పగలగొట్టి ఇండ్లకు చొరబడడం కనిపించింది అధికార అనధికార రాజకీయ పార్టీల నాయకులు గాని చేరుకోకపోవడం విశేషం. మధ్యాహ్నం తర్వాత ఆర్ ఐ ని ఎమ్మార్వో రజిని కుమారి సంఘటన స్థలానికి దర్యాప్తు కోసం పంపిస్తే తిరగబడి వాపస్ పంపించారు. అనంతరం ఎమ్మార్వో రజిని కుమారి సీఐ వెంకట రాజ గౌడ్ ఎస్సై రంజిత్ పోలీస్ బలగాలతో చేరుకొని వారిని సుమారు రెండు గంటల పాటు బలవంతంగా బయటకు పంపించడం జరిగింది.ఈ విషయమై ఎమ్మార్వో రజిని కుమారి మాట్లాడుతూ లబ్ధిదారుల ఆవేదన అర్థం చేసుకున్నామని ఇక్కడికి వచ్చి నా వారి జత చేసి కలెక్టర్కు పంపించడం జరుగుతుందన్నారు .సరైన లబ్ధిదారులకు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు బలవంతంగా తాళాలు పగలగొట్టి జరగబడిన వారిపై ఇలాంటి కేసులు పెట్టడం జరగదని సిఐ వెంకట రాజా గౌడ్ తెలిపారు.

# చెస్ బాక్సింగ్ క్రీడాకారులను అభినందించిన ఎంపీ సురేష్ షట్కర్.



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

ఇటీవల కేరళ లో జూబ్లీ మెమోరియల్ హాల్ త్రివేంద్రంలో జరిగిన 12వ చెస్ బాక్సింగ్ బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ అభినందించారు. తన వంతుగా ఎల్లప్పుడూ అండదండలు ఉంటాయని ఎంపీ క్రీడాకారులకు భరోసా కల్పించారు.కేరళలోని జూబ్లి మెమోరియల్ హాల్,త్రివేంద్రం నందు 7వ, 8వ , 9 జూన్లో జరిగిన 12వ చెస్ బాక్సింగ్ జాతీయ ఛాంపియన్షిప్లో ప్రతిభ తక్కడపల్లికి సీనియర్ మహిళా విభాగంలో 3 బంగారు పతకాలు, సీనియర్ పురుషుల విభాగంలో విజయ్ రాఘవేంద్ర రావు వెండి పతకం సాధించారు. అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించిన తక్కడపల్లి క్రీడాకారులను జహీరాబాద్ ఎంపీ. సురేష్ శెట్కార్ నారాయణ్ ఖేడ్ లోని స్వగృహంలో ప్రత్యేకంగా సన్మానించారు. అంతేకాకుండా త్వరలో బీ.జే.జే. అంతర్జాతీయ స్థాయి పోటీలకు పాల్గొనడానికి వెళ్తున్న ప్రతిభ తక్కడ్పల్లిని అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలో ఉన్న గవర్నమెంట్ ప్రభుత్వ ఆస్పటల్ లో డాక్టర్ రాధిక, మరియు రాచులూర్ ప్రభుత్వ ఆస్పటల్ డాక్టర్ హరినాథ్,ఆధ్వర్యం లో కస్తూర్బా జూనియర్ కళాశాల విద్యార్థులకి మరియు ఎన్ఆర్ఐ కాలేజీ లో నడుస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులకు కందుకూరు మండల ఎంపీపీ మంద జ్యోతి పాండు,చేతుల మీదుగా నులి పురుగుల మందులు వేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కందుకూరు మండల్ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, వైస్ ఎంపీపీ శేమంత ప్రభాకర్ రెడ్డి,మరియు హాస్పటల్ సిబ్బంది కాలేజీ ప్రిన్సిపాలు పాల్గొనడం జరిగినది

# శ్రీశైలంలో దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



అక్షరవిజేత,శ్రీశైలం

శ్రీశైల ఆలయం లోక కళ్యాణం కోసం గురువారం ఉదయం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభి షేకం. విశేషపూజలు నిర్వహించబడ్డాయి.

# రోడ్డు ప్రమాదంలో బెజ్జంకి మండలవాసి మృతి



అక్షర విజేత:చిగురుమామిడి:

చిగురుమామిడి మండలంలోని ముది మాణిక్యం స్టేజి సమీపంలో బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిస నీలాంబర రెడ్డి (38) బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిస నీలాంబర రెడ్డి అనే వ్యక్తి బుధవారం రాత్రి 11 గంటలకు కోహెడ నుండి ఇందుర్తి, ముదిమాణిక్యం రోడ్లో సిఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణిస్తున్న క్రమంలో ముదిమాణిక్యం స్టేజి సమీపంలో కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతిని భార్య ముక్కిస అనూష (26) చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై బండి రాజేష్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడు ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిసింది.

# కే జీ బీ వి విద్యార్థునులకు నులిపురుగుల మందులు పంపిణీ



అక్షర విజేత ఎర్రుపాలెం:

జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా స్థానిక ఎర్రుపాలెం కస్తూర్బా గురుకుల బాలికల విద్యాలయంలో బనిగండ్లపాడు పీహెచ్ వైద్యులు,ఎస్ ఓ సరిత ఆధ్వర్యంలో గురువారం నులిపురుగుల మందులను విద్యార్థులచె మింగించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆరోగ్య వైద్య సహాయకులు జి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నులుపురుగులు వల్ల పిల్లల ఆరోగ్యం క్షీణించి రక్తహీనతతో అనారోగ్యం ఫాలో అవుతారని వాటి నిర్మూలనకు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రమేలు మింగించినచో నులిపురుగులు నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం యడల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేకత శ్రద్ధ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఓ సరిత, సూపర్వైజర్ జే వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయునీలు,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు



## మహేశ్వరం మోడల్ స్కూల్ లో తాత్కాలిక పద్ధతిలో గంటల ప్రతిపాదికన బోదించుటకు దరఖాస్తుల ఆహ్వానం"



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండల పరిధిలో గల మహేశ్వరం మోడల్ స్కూల్ మరియు కళాశాలలో తాత్కాలిక పద్ధతిలో గంటలో ప్రాతిపదికన బోధన చేయుటకు ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత,అనుభవం మరియు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు:టీజీటీ హింది,పీజీటీ మ్యాథ్స్ పిజిటి ఫిజిక్స్, పిజిటీ ఇంగ్లీష్ మరియు పిజిటి కామర్స్ సబ్జెక్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు,టీజీటీ పోస్టుల కొరకు డిగ్రీ మరియు బి.ఎడ్ అర్హత కలిగి ఉండాలని మరియు పీజీటీ పోస్టుల కొరకు సంబంధిత సబ్జెక్టులో పీజీ మరియు బీఈడీ ఉండాలని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు అప్లికేషన్లను ఈనెల 22వ తేదీలోగా కళాశాలలో ఇవ్వవలసిందిగా తెలిపారు మరిన్ని వివరాలకు 9849746567,9603150011 నంబర్లను సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## రాంపూర్ గ్రామంలో ప్రపంచ నులిపురుగుల దినోత్సవం



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ గ్రామంలో గల పల్లె దవకాన ఆధ్వర్యంలో గురువారం రోజు ప్రపంచ నిలుపురుగుల దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎన్ఎం పెంటమ్మ మాట్లాడుతూ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రతి స్కూళ్లలో కడుపులో నట్టల నివారణ కోసం నిలుపురుగులకు సంబంధించినటువంటి ఆల్బండ జోల్ మందులను పంపిణీ చేసినట్టు మందు బిళ్ళలను స్కూళ్లలో అంగన్వాడి సెంటర్లలో అందజేసినట్టు ఏఎన్ఎం పెంటమ్మ ఒక ప్రకటనలో తెలిపారు

## ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం



అక్షర విజేత బాన్సువాడ

నియోజకవర్గ నస్రుల్లాబాద్ గురువారం మండల్ కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లలకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని 1-19 సంవత్సరాల వయసు గల చిన్నారులకు, విద్యార్థులకు యందు ఏర్పడు చేయబడినది . జాతీయ నులి పురుగుల నిర్మాల కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లీలావతి మాట్లాడుతూ... నూలు పురుగుల వలన జరిగే నష్టాలను తెలియపరుస్తూ వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. నులి పురుగుల పిల్లలకు సోకే దీని ద్వారా కడుపు నొప్పు నూలి పురుగుల మన యొక్క పేగు గోడలకు అంటుకొని చిన్నపిల్లలకు తిండి జీర్ణం కాకుండా రక్తహీనతలు మరియు విపరీతమైన కడుపునొప్పి వాంతులు విరోచనాలు కలిగి పిల్లలను ఆరోగ్యంగా ఉంచుతుంది ఈ విధంగా నులిపురుగులను పిల్లలకు చూపకుండా వేడివేడి అన్నము ఇంటి చుట్టు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు . విద్యార్థులకుటాబ్లెట్లు వేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి ఎంపీ ఓ రాము ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ గునిగరి హనుమాన్లు ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బీజేపి పార్టీ మత విద్వేషాలకు పాల్పడుతుంది

### -కాంగ్రెస్ సెక్యూలర్ పార్టీ

### -ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : దేశంలోని బీజేపి పార్టీ మత విద్వేషాలకు పాల్పడుతుందని, దాంతో కేంద్రంలో బీజేపి ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటు చేసిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ఫక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపి ముమ్మటికి మత రాజకీయలకు పాల్పడుతుందని దాంతో మళ్లీ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యూలర్ పార్టీ అని, అన్ని వర్గాలకు సమూచిత స్థానం కల్పించడం జరిగిందని, దాంతో కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు అధిక స్థానాలు గెలుపొందడం జరిగిందన్నార. ప్రధానిగా మోడీ అధికారాన్ని చెపట్టినప్పటికి ఎంత కాలం అధికారంలో ఉంటుందో వేచిచూడాల్సిందే అన్నారు. జిల్లాలో బీజేపి, బీఆర్ఎస్ మాచ్ ఫిక్సింగ్ వల్లే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిని చవిచూసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని, ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. రైతు ఋణ మాఫీని ఆగస్టు 15 లోపు అందించి తీరుతామన్నారు. బీఆర్ఎస్, బీజేపి ఆరోపణలకు స్పందించాల్సిన అవసరం తమకు లేదని, ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేసి తీరుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడిందని, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో వేల కోట్ల అవినీతి పాల్పడిందని, విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ నర్సింహ రెడ్డి కమిటి నోటిసులను మాజీ సీఎం కేసీఆర్ తప్పుపట్టడం సరైంది కాదన్నారు. విచారణకు హాజరై కమిటికి సహకరించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపి పార్టీ మత విద్యేశాలు రెచ్చగొట్టడమే కాకుండా నిజామాబాద్ పార్లమెంట్ కు జరగిన ఎన్నికల్లో బీజేపి, బీఆర్ఎస్ కుమ్మకై కాంగ్రెస్ ను ఓడగొట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిజాం షుగర్స్ ఫాక్టరీని తెరపిస్తామని చెప్పడం జరిగిందని అందులో బాగంగానే సీఎం రేవంత్ రెడ్డి 43 కోట్ల రూపాయలను బ్యాంక్ లకు చెల్లించడం జరిగిందన్నారు. త్వరలోనే ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. నగరంలో తొందరలోనే ఇంజనీరింగ్, వైద్య కళాశాలకు సంబంధించిన హామిలను నెరవేర్చడమే కాకుండా స్మార్ట్ సిటిగా నిర్మాణం చెపడతమన్నారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం, రాష్ట్రంలోని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది ఏమి లేదని ఆయన అన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేరుస్తుందన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన హామిలను నెరవేరుస్తుందన్నార. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రాష్ట్ర కార్యదర్మి నరాల రత్నకర్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, ఆర్మూర్ ఇంచార్జీ వినయ్ రెడ్డి, నగర అధ్యక్షుడు కేశవేణు, బాల్కొండ ఇంచార్జీ ముత్యాల సునీల్ రెడ్డి, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులి పురుగులను నివారిద్దాం

### మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి

### మొగుళ్ళపల్లిలో ఘనంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం




అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

నులి పురుగులను నివారిద్దామని మొగుళ్ళపల్లి మండల వైద్యాధికారిని డాక్టర్ ఫోరండ్ల నాగరాణి పిలుపునిచ్చారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రమైన జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం నిర్వహించిన జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను వేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. పిల్లల ఆరోగ్యవంతమైన జీవితం కోసం 1నుంచి 19ఏండ్ల వయస్సు గల పిల్లలందరూ నులి పురుగుల మాత్రలను తప్పకుండా వేసుకోవాలన్నారు. నులి పురుగుల బారీన పడిన పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతలతో బాధపడుతుంటారన్నారు. శారీరక, మానసిక అభివృద్ధి మందగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ విజయపాల్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, హెల్త్ సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి.



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

టీయూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న శ్రీకాంత్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో కీలక పదవీ లభించింది.22 ఏళ్లుగా జర్నలిస్ట్ గా రంగారెడ్డి జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించిన శ్రీకాంత్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండే శ్రీకాంత్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి,ప్రస్తుత రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా అందరి మన్ననలు పొందారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన ముందుంటారని,ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో సేవలు అందించి మంచి పేరు తెచ్చుకొని జిల్లా పేరును అగ్రస్థానంలో నిలపాలని జిల్లా జర్నలిస్టులు ఆకాంక్షిస్తున్నారు.రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి ఎన్నికవ్వటం పట్ల జిల్లాలోని ఆయా నియోజలవర్గాల,మండలాల యూనియన్ నేతలు,జర్నలిస్టులు,ప్రెస్ క్లబ్ ల నేతలు హర్షం ప్రకటించారు.

**జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా :శ్రీకాంత్ రెడ్డి**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ద్వేయంగా పనిచేస్తూ వారి గొంతుకగా ఉంటానని నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వటానికి సహకరించిన యూనియన్ సీనియర్ నేతలకు,33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులకు,నేషనల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు, జర్నలిస్ట్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు.అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు అందేలా కృషి చేస్తామన్నారు. రైల్వే రాయితీని పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాము అన్నారు.మహాసభల్లో పాల్గోన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు ఇళ్ల స్థలాల పట్టాలపై ఒక స్పష్టమైన హామీ ఇచ్చారని ఇది ఎంతో గొప్ప శుభవార్త అని పేర్కొన్నారు. మహాసభల్లో చేసిన తీర్మానాలను ముందుకు తీసుకెళ్లి అందరికీ అండగా ఉంటామన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీ ఎదీ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



అక్షర విజేత గజ్వేల్

గత అక్టోబర్ మాసంలో జగదేవ్ పూర్ మండల్ తీగుల్ గ్రామంలో బతుకమ్మ చరువు మెట్లు శుభ్రం చేస్తున్న క్రమంలో కాలుజారి చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అదుకుంటామని ఇచ్చిన హామీ ప్రభుత్వం మరిచిపోయిందని గురువారం నాడు ఆ కుటుంబాలను కలిసిన సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా పి శంకర్ మాట్లాడుతూ గత అక్టోబర్ మాసంలో అప్పుడున్న బి అర్ ఎస్ ప్రభుత్వం హరిష్ రావు అదేశాల మేరకు ఎఫ్ డి ఎస్ చైర్మన్ వంటేర్ ప్రతాప్ రెడ్డి మరణించిన యాదమ్మ,బారతమ్మ,బాబు కుటుంబాలకు ఇళ్ళు, పిల్లల చదువు ప్రభుత్వ పరంగా అన్ని విదాల అదుకుంటుమని ఇచ్చిన హామీ నిలబెట్టుకొవలన్నారు.

అప్పుడు హామీ ఇచ్చిన నాయకులు ఇప్పటికి ఆ కుటుంబాల వైపు చూడటం లేదన్నారు.ప్రభుత్వం మారింది ఆ కుటబాలకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారులు గుర్తుచేసి ప్రభుత్వ పరంగా అదుకొని ఇళ్ళు,పిల్లల చదువు తక్షణమే చూడలన్నరు.

ఈ కార్యక్రమం డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, రాష్ట్ర నాయకురాలు పులి కల్పన,బి ఎస్ పి నాయకులు కనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






విజేత
శుక్రవారం జూన్ 21,2024

# దేవరకొండ పట్టణంలో పోలీసు అధికారులు వాహనాలపై తనిఖీ



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణ%శీ%లో గురువారం నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై తనిఖీలు నిర్వహించారు. సీఐ నరసింహ, ఎస్సై శోభన్, రమేష్, ఏఎస్ఐ ప్రభాకర్, సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాలన్నీ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగినది.

# కస్తూర్బా బాలికల హాస్టల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరి నియోజకవర్గం కందుకూరు మండలం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ( ఎన్డిడి ) సందర్భంగా ఈ రోజు కస్తూరిబా బాలికల హాస్టల్ నందు కందుకూరు హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధికా, ఆధ్వర్యంలో హాస్టల్ ప్రిన్సిపాల్ భార్గవి, నులి పురుగుల నివారణ మందులు పంపిణి చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు మండల్ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మండల్ ఎంపీపీ మంద జ్యోతి పాండు,వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ రవీందర్, డాక్టర్ సుదర్శన్,డిల్లి శ్రీధర్ ముదిరాజ్,గౌరిగే రాజు, రావుల సురేష్, కంద పెద్ద నర్సింహా హాస్పిటల్ మరియు స్కూల్ స్టాప్ తదితరులు పాల్గొనరు

# పేరుకు ఆదర్శం సమస్యల వలయాలు ఇబ్బందుల్లో విద్యార్థులు

**రేకుల షెడ్డులో వంటగది. చెట్ల కింద భోజనాలు**

**ఇది నిజాంసాగర్ ఆదర్శ పాఠశాల దుస్థితి**



అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ గ్రామ పరిధిలో ఉన్న ఆదర్శ పాఠశాల ప్రభుత్వం పాఠశాలలో దీటుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని గత గులాబీ పాలకులు, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు వేదికలపై గొప్పగా ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కాక పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు రాష్ట్రంలో కొన్నిచోట్ల ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాల ఉండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రత్యేకంగా విద్యపై దృష్టి పెట్టి ఆర్థిక స్తోమత లేక బడి బయట ఉన్న బాలికలను పాఠశాలలో జరిపించి వారికి ఉన్నత చదువులు చదివించడానికి ప్రతి మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల పాఠశాలను నెలకొల్పారు. దీంతోపాటు గురుకుల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, పౌష్టికాహారం అందించడానికి ఈ పాఠశాలలో నెలకొల్పారు . ప్రభుత్వ ఉద్దేశం మంచిదైనప్పటికీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరుపేదలకు సరైన విద్య, పౌష్టికాహారం అందక విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వైద్యాధికారులు పలు కస్తూర్బా పాఠశాలలో, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో, ఆదర్శ పాఠశాల లో వైద్య పరీక్షలు నిర్వహించగా చాలామంది రక్తహీనత తో బాధపడుతున్నట్లు వైద్యుల పరీక్షలో తేలింది . సరియైన నాణ్యమైన పౌష్టహారం అందక ప్రభుత్వ వసతి గృహాల్లో బాల బాలికలకు రక్తహీనత, ఐరన్ లోపం, పలు వ్యాధుల బారిన పడుతున్నట్లు తేలింది. కానీ అధికారులు

# జర్నలిస్టుల సమస్యల ఆశయాల కోసం పాటుపడుతా.!

**-జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటం...**

**-జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికపై అభినందనలు వెల్లువ..**

**-రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి, విరహత్ అలీ కి కృతజ్ఞతలు..**

**-వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు రాష్ట్ర కార్యదర్శిగా గుండ్రాతి మధు గౌడ్**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఆశల కోసం కృషి చేస్తానని, జర్నలిస్టుల ఐక్యత కోసం పాటుపడతానని జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ ఆధ్వర్యంలో తృతీయ మహాసభలు ఖమ్మం లో అట్ట హస్యంగా ప్రారంభమయ్యాయి. తృతీయ మహాసభల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,తెలంగాణ వర్కింగ్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు నాయకత్వంలో జర్నలిస్టులో ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన జర్నలిస్టులను గుర్తించిన యూనియన్ నాయకులు. వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న గుండ్రాతి మధు గౌడ్ గా పనిచేస్తున్న మధు గౌడ్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన గుండ్రాతి మధు గౌడ్ ను జర్నలిస్ట్ నాయకులు పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ.... అర్హులైన వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ ఏ సమస్య వచ్చిన వెంటంటూ ఉంటామని, పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రవేశపెట్టే ఏ పథకంలోనైనా ప్రతిఫలం అందించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసినందున యూనియన్ నాయకులు విరహాత్ అలీ, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి మధు గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు
జాతీయ కౌన్సిల్ మెంబర్ నోముల రవీందర్ రెడ్డి, ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రమేష్, సీనియర్ జర్నలిస్ట్ , మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ మల్యాల బాలస్వామి, జిల్లా జర్నలిస్టు నాయకులు కొండన్న యాదవ్, నవీన్ గౌడ్,గంధం దినేష్, ఆంజనేయులు, యాకూబ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి కుంభం నరేష్



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ నియోజకవర్గంలో విధికో పాఠశాల పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న గుర్తింపు లేని ప్రవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్ డిమాండ్ చేశారు బుధవారం అయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలలోని గుర్తింపు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లితండ్రులను మోసం చేస్తూ జేబులకు చిల్లులు పెడుతున్నారు అన్నారు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిపాఠశాలలు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారు అన్నారు, గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకొని విద్యార్థుల జీవితాలను కాపాడాలని విద్యాశాఖ అధికారును కోరారు లేనియోడల ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు భూతరాజు అనిల్, సురేష్, శివ, హరికృష్ణ, ముత్యాలు, బాలకృష్ణ, అజయ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి స్వయంగా విద్యార్థులకు నులిపురుగుల ఔషధాలను వేశారు**



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ( ఎన్ డి డి ) సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,పాల్గొని విద్యార్థినిలకు నులిపురుగుల నివారణ ఔషధాలను స్వయంగా వేశారు.
కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, మహేశ్వరం మండలం, తుక్కుగూడా మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ విస్తీర్ణంలో జరుగుతున్న జాప్యం వల్ల రోడ్డు ప్రమాదంలపై కమిషనర్‌కు వినతి పత్రం



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి పట్టణంలో గత సంవత్సర కాలంగా జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు పనులు అర్ధాంతరంగా అసంపూర్తిగా వదిలివేయడంతో నిర్మించినటువంటి డివైడర్ వల్ల రోడ్డు వెడల్పు తగ్గిచోట్ల రోడ్ల గుంతలు పడి ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నవి ఈ ప్రమాదాల్లో పలువురు చనిపోగా కొంతమంది తీవ్ర గాయాల పాలైనారు ఆరో వార్డు పరిధిలో గల కాంట దగ్గర ఎక్కువగా గుంతలు ఏర్పడినవి రోడ్డుపై వెళ్తురు లేక ఎక్కువ గుంతలు సూచిక బోర్డులు లేక ప్రమాదాలు జరుగుతున్నది పట్టణ ప్రజల శ్రేయస్సుకై రోడ్డు విస్తీర్ణ పనులు లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని చొప్పదండి ప్రజలు కోరుతున్నారని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెద్దెల్లి అనిల్ కడారి రాజాలింగమహేష్ సాగర్ హరీష్ పాల్గొన్నారు

# ఎన్నికల్లో డబ్బులు పంచలేదు

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లు మర్యాదను కాపాడుకోవాలి**
**-ఎంపి అరవింద్**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తాను డబ్బులు పంచినట్లు ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపిస్తున్నారని, ఇందులో వాస్తవం లేదని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం గురువారం నిర్వహించారని, ఇందులో పెద్ద మనుషులు పార్లమెంట్ ఎన్నికల్లో తాను ఓటర్లకు డబ్బులు పంచానని, ప్రలోభలకు గురి చేసానని మర్యాద లేకుండా మాట్లాడారని ప్రజా బలంతోనే తాను ఎంపీ గా మరోసారి గెలిచానని ఆయన అన్నారు. ప్రధాని మోడీ ప్రభవంతోనే తాము రాజకీయల్లోకి వచ్చామని, కాంగ్రెస్ నాయకుల మదిరిగా రాజకీయాల్లోకి రాలేదన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి జగిత్యాల్ పై ఏమాత్రం ప్రేమ లేదని కేవలం నిజామాబాద్ లో మైనార్టీలు అధికంగా ఉన్నారని, ఎన్నికల్లో గెలవవచ్చనే ఉద్దేశ్యంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే జీవన్ రెడ్డి బరిలో నిలిచారని, దాంతో సుమారు 3లక్షల ఓట్లను సాదించారని అన్నారు. తాను ప్రజలకు డబ్బులు పంచానని అనడం అబద్దమని, ఈ పెద్ద మనిషికి మర్యాద ఇస్తే అనవసరంగా తన గెలుపుపై మాట్లాడుతున్నారని, మర్యాదను కాపాడుకోవాలని ఆయన హెచ్చరించారు. మరో పెద్ద మనిషి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సైతం మర్యాదను కాపాడుకోలేక పోతున్నారని, అధికారులను బేదిరిస్తున్నారని ఆయన అక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం ఆయన పాఠశాలల్లో మౌళిక సదుపాయాల్లో బాగంగా టైల్స్ వేస్తుంటే బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల్లో టైల్స్ వెయ్యవద్దని అధికారులను ఆదేశిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ఈ విషయంలో కలెక్టర్ తో తాను మాట్లాడతానన్నారు. మర్యాదను ఇచ్చి పుచ్చుకోవాలని ఆయన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలను కోరారు. తాను ప్రజల మద్దతుతో లక్ష 10వేల ఓట్లతో గెలిచానని, తనను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్ననన్నారు.

# సాయిచరణ్ మోక్షధాంకు మంచినీటి కనెక్షన్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పెద్దవాగు సమీపంలో గల సాయిచరణ్ మోక్షధాంకు గురువారం ఎస్పీఎం పైప్ లైన్ ద్వారా మంచి నీటి సౌకర్యం కల్పించారు. మోక్షధాంకు
వచ్చిన వారికి తీవ్ర నీటి సమస్య తలెత్తడంతోమున్సిపల్ చైర్మన్, మైన్ చైర్మన్ ల దృష్టికి మోక్షధాం సభ్యులు తీసుకువెళ్ళారు. స్పందించిన కౌన్సిల్‌సభ్యులు ఎస్పీఎం వారి సౌజన్యంతో మోక్షధాంకు మంచి నీటి కనెక్షన్ ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్లు, ఎస్పీఎం అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేత



అక్షరవిజేత, దేవరకొండ

విద్యా హక్కు చట్టం 2009 లోని జీవో నెంబర్లు 1,42,246,91 జి.వో నెం 91లోని సెక్షన్ 1(%జ), జడణూజు ౹ాతీశీఛ =జ. చీశీ% 780 లోని సెక్షన్ 8(1) ప్రకారం 25% శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలి.కేటాయించని ప్రభుత్వము చే గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ కార్పొరేటు స్కూల్ ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి పాటించని యెడల పర్మిషన్ రద్దు చేయాలి అదే విధంగా పెనాల్టీ విధించాలి అని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత ఎఫ్ డబ్ల్యూఓ ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్, తెలంగాణ లంబాడి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడవత్ బాలాజీ నాయక్, టి ఎన్ ఎస్ పి నియోజవర్గ ఇన్చార్జ్ జె. జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



అక్షర విజేత నిజాంసాగర్

కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ మండల కేంద్రంలోని మండల్ అసంపల్లి గ్రామ పాఠశాలలో చిన్నపిల్లలకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని 1-19 సంవత్సరాల వయసు గల చిన్నారులకు, విద్యార్థులకు యందు ఏర్పడు చేయబడినది . జాతీయ నులి పురుగుల ప్రారంభించారు. ఈ సందర్భంగా నూలు పురుగుల వలన జరిగే నష్టాలను తెలియపరుస్తూ వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. నులి పురుగుల పిల్లలకు సోకే దీని ద్వారా కడుపు నొప్పు నూలి పురుగుల మన యొక్క పేగు గోడలకు అంటుకొని చిన్నపిల్లలకు తిండి జీర్ణం కాకుండా రక్తహీనతలు మరియు విపరీతమైన కడుపునొప్పి వాంతులు విరోచనాలు కలిగి పిల్లలను ఆరోగ్యంగా ఉంచుతుంది ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ పటేరి రాము జన్మదిన వేడుకలు ఘనంగా



అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ జర్నలిస్ట్ పటేరి రాము జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, పటేల్ రాము జన్మదిన సందర్భంగా స్థానిక జర్నలిస్టులు అభిమానులు ప్రజాప్రతినిధుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భాదే చంద్రం స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కర్రే నరేందర్ సార్గు నర్సింలు రామచంద్రారెడ్డి సర్దార్ సింగ్ బొంతుగుల రాజు తదితరులు పాల్గొన్నారు



## జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం





అక్షర విజేత మల్యాల కొండగట్టు

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో బాలికల హైస్కూల్ (మాల్యాల)లో స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ఆల్బండాజోలు మాత్రలు పంపిణి చేశారు.1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు పంపిణి చేసినారు,మాత్రాలు వేసుకోవడం వల్ల నులిపురుగులు నశించి,రక్త హీనత తగ్గి,పోషణ మెరుగు పడుతుంది,మెరుగైన శరీరక మానసిక అభివృద్ధి పొందవచ్చు,నులిపురుగుల నుంచి సంరక్షంచుకోవడానికి గోర్లను చిన్నవిగాను శుభ్రం గాను ఉంచుకోవాలి,చేతులను తినేముందు,మాళవిసర్జన చేసిన తర్వాత సబ్బు తోని సుబ్రాంగా వాష్ చేసుకోవాలన్నారు,మొత్తం మండలం లోని అన్ని పాఠశాలలలో మరియు అన్ని అంగన్వాడీ లలోని 9436 మంది విద్యార్థులకు గాను 9225 మంది కి మాత్రలు పంపిణి చేసినట్లు తెలిపారు.

మిగతా పిల్లల కి 27 వ తేదీ రోజున మాపాప్ డే రోజు న వేయడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం,ఎంపీపీ రవళి,ఎంఓ డాక్టర్ మౌనిక డి ఎంపీఓ దేవుసింగ్,హెచ్ఈఓ ఎ రమేష్,పీహెచ్ఎన్ నాగలక్ష్మి,హెల్త్ సూపర్ వైసర్ సునంద,రమణమ్మ, రోహిదాస్ మరియు హెల్త్ స్టాఫ్,ఆశాలు పాల్గొన్నారు.

## పిల్లలకు నులిపురుగులు నిర్మూలిద్దాం.. ఎమ్మెల్యే మెగా రెడ్డి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిల్లలకు నులిపురుగులు రాకుండా ఆల్బెండజోల్ టాబ్లెట్ తప్పకుండా వేయించాలి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , స్థానిక కౌన్సిలర్ చీర్ల సత్యం, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1ు19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ ను కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల వద్ద వేయించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్ తప్పకుండా వేయించాలన్నారు.చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగులు రాకుండా సులభంగా నివారించాలి నీ వర్షాకాలంలో ప్రజలందరూ ఇంటి చుట్టుముట్టు ఉండే పరిసరాలు అంతా శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రభుత్వం సూచనలు సలహాలు మేరకు నులిపురుగులు రాకుండా పిల్లలను జాగ్రత్తగా ఉంచుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, బ్రహ్మం చారి, లక్ష్మీ, రవి యాదవ్, విభూతి నారాయణ, సుమిత్ర యాదగిరి, నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, తిరుపతయ్య, గోపాల్పేట్ మండలి ఇంచార్జ్ సత్యశిల రెడ్డి,తిరుపతి రెడ్డి, శ్రీరంగాపురం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, శశి రంజిత్, రాజశేఖర్, వెంకటేష్ సాగర్, సురేష్ గౌడ్, చిరంజీవి, ప్రకాష్ శ్రీధర్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి , ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ , డి ఐ ఓ డాక్టర్ పరిమళ ,డాక్టర్ వంశి , డెమో చంద్రయ్య ,ఎల్తేజికేటర్ మధు , బాలస్వామి ,సిహెచ్ఓ శ్రీనివాస్ , ఎంపీహెచ్వో అశోక్,చంద్రయ్య, సూపర్వైజర్ నరసింహారావు, మహేష్, హెల్త్ అసిస్టెంట్ రాజు, శ్రీనివాస్ , ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### పెబ్బేరు పట్టణ పరిధిలోని ఉన్నటువంటి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం విన్నపం మేరకు పాలిటెక్నిక్ కళాశాలలో సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్



అక్షర విజేత పెబ్బేర్

పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్.ఎదుల కరుణ శ్రీ సాయినాథ్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో దాదాపు మూడు కోట్ల వ్యయంతో నిర్మించినటువంటి పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉండేందుకు గల కారణాలు తెలుసుకొని హాస్టల్లో అసౌకర్యాలను మరియు వసతుల కొరతను ఇదివరకే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని మరల కూడా ఇంకోసారి కలెక్టర్ దృష్టికి అలాగే ప్రస్తుత ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం పట్టణ పరిధిలో ఉన్నటువంటి మోడల్ స్కూల్లో విద్యార్థులకు యూనిఫామ్ లు అందించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి పట్టణ యువనాయకులు మేకల ఎల్లయ్య మరియు కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గం లోని అధికారులు మరియు నాయకులతో సమీక్ష సమావేశాలు



అక్షర విజేత నిజాంసాగర్

ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిచ్కుంద, మద్నూర్, జుక్కల్ మండల స్థాయి నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు


ఈ సమీక్షా సమావేశాలలో పార్టీ యొక్క నిర్మాణం మరియు సమస్యల పట్ల చర్చించారు..

క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలతో పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు

ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని చెప్పారు

పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే విధంగా కార్యకర్తలను ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు..

## ప్రణీత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముఖ్య అనుచరుడు, మండల తెరాస సీనియర్ నాయకులు గోమారం ప్రణీత్ రెడ్డి జన్మదినంసందర్భంగా శివంపేట మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తామాట్లాడుతూ ప్రణీత్ రెడ్డి భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు మండల తెరాస నాయకులు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## వనభోజనానికి వెళ్ళిన వారిపై తేనెటీగల దాడి



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల కు చెందిన కట్కూరి పోచయ్య కుటుంబం గురువారం పోచమ్మ బోనాలు తీసుకొని వనభోజనానికి బీసీ హాస్టల్ సమీపంలో చింత చెట్ల కింద కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ ఉండగా,పొగకు చింత చెట్టుపై ఉన్న తేనెటీగలు వారిపై దాడి చేశాయి సంఘటనలో గాయపడ్డాయి 8 మంది వ్యక్తులపై దాడి చేశాయి వారు వచ్చిన వాహనం తీసుకొని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ప్రథమ చికిత్స చేయించుకున్నారు.

## గురుకుల హాస్టల్ లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల హాస్టల్ లో జాతీయ నట్టల నివారణ దినోత్సవం లో భాగంగా గురువారం మెడికల్ ఆఫీసర్ డా.మౌనిక ఆధ్వర్యంలో ఆల్బండాజోలు మాత్రలు పంపిణి చేశారు.640 విద్యార్థుల కు గాను,627 మంది విద్యార్థినులకు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎంఓ డాక్టర్ మౌనిక డి ఎంపీఓ దేవుసింగ్,హెచ్ఈఓ ఎ రమేష్,పీహెచ్ఎన్ నాగలక్ష్మి,హెల్త్ సూపర్ వైసర్ సునంద,రమణమ్మ మరియు హెల్త్ స్టాఫ్,ఆశాలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి కాగు రామస్వామి ఫౌండేషన్

**రావిరాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీ లింగం సురేష్, వెంకటాచారి శివశంకర్ కాగు భారతమ్మ,హరిరాజు దేవరాజు,విజయరాజు, ప్రేమ్ రాజ్**





అక్షర విజేత మహేశ్వరం

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ ఎంపీటీసీ లింగం సురేష్, వెంకటాచారి, గోనెమోని శివశంకర్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రైమరీ స్కూల్ హైస్కూల్లో ఉన్న విద్యార్థులందరికీ కాగు రామస్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారులు కాగు భారతమ్మ,హరిరాజు దేవరాజు,విజయరాజు, ప్రేమ్ రాజ్,మాజీ ఎంపీటీసీ లింగం సురేష్, వెంకటాచారి శివశంకర్ మైపాల్ ముదిరాజ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుల తో కలిసి నోట్ బుక్స్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాగు రామస్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుమారులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దాదాపు 800 నుంచి 1000 మంది విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా పంపిణీ చేయడం సంతోషదాగా విషయమని పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అదేవిధంగా తల్లిదండ్రులకు పాఠశాలకు సమాజానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని వారు కోరారు. రావిరాల ప్రభుత్వ పాఠశాలలో చదువులో విద్యార్థులు జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో ఉత్తీర్ణ సాధిస్తున్నారని పేర్కొన్నారు. కావు రామస్వామి ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం విద్యార్థుల కోసం బుక్స్ పంపిణీ చేయడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులకు అలాంటి ఇబ్బందులు లేకుండా దాతలు ముందుకు వస్తున్నారని అదే విధంగా విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధించి రావిరాల ప్రభుత్వ పాఠశాల పేరును నిలబెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీ లింగం సురేష్, వెంకటాచారి శివశంకర్ ముదిరాజ్, మహిపాల్, శేఖర్,నర్సింహా కాగు భారతమ్మ, హరిరాజు దేవరాజు, విజయరాజు, ప్రేమ్ రాజ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, జంగయ్య, శేఖర్ రెడ్డి విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెంచు మహిళపై పాషవిక దాడి.

**-పది రోజులుగా నిర్బంధించి దాడి చేశారు**

**- మర్మంగాలపై కారం చల్లి, కాల్చి వాతలు పెట్టిన నిందితులు**



అక్షర విజేత / కొల్లాపూర్

మొలచింతలపల్లి గ్రామానికి చెందిన కాట్రాజు ఈదన్న ఈశ్వరమ్మ(30)లు భార్య భర్తలు వీరికి ముగ్గురు పిల్లలు పది రోజుల క్రితం భార్యాభర్తలు గొడవ పడడంతో తల్లిగారింటికి వెళ్ళింది గ్రామస్తులు తెలిపారు మొలచింతలపల్లి గ్రామానికి చెందిన బండి వేంకటేష్, బండి శివుడు గ్రామానికి తీసుకొచ్చి తమ ఇంట్లో నిర్బంధించి దాడి చేసి చిత్రహింసలకు గురి చేసి కాల్చి వాతలు పెట్టారు మర్మాంగాలపై కారం చల్లి డీజిల్ పోసి నిప్పంటించాడు తన వద్దకు పనికి రావడం లేదన్న అక్కసు వెళ్ళగకుతూ ఓ ఇసుక వ్యాపారి పెత్తనం చెల్లాయించాడు, ఈదన్న తన భార్య పది రోజుల నుంచి కనబడటం లేదని ఈదన్న గ్రామస్థులకు తెలపడంతో అసలు విషయం బయట పడింది.చెంచు మహిళ పొలంను దాడి చేసిన వ్యక్తులు కౌలుకు తీసుకున్నారని గ్రామస్తులు తెలిపారు,చాలా సంవత్సరాల నుండి వారి వద్ద ఇసుక ఫిల్టర్ తయారు కోసం చెంచు కుటుంబాన్ని ఎట్టి చాకిరి చేయించుకుని.వారికి తినడానికి ఆసుపత్రికి డబ్బులు ఇవ్వకపోవడంతో తన ముగిరి పిల్లలను పోషించలేక వేరే దగ్గర పని చేసుకోవాలని ఈశ్వరమ్మ నిర్ణయించుకున్నది.దీంతో కోపంతో రగిలిపోయిన ఇసుక వ్యాపారి ఈశ్వరమ్మ పై దాడికి పాల్పడ్డారు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గ్రామానికి చేరుకొని చెంచు మహిళను చికిత్స నిమిత్తం 108 లో కొల్లాపూర్ ఆసుపత్రికి తరలించారు.అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు, చెంచు మహిళ పై దాడి చేసి గాయపర్చిన వ్యక్తులను కఠిన శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.నిందితులను విచారణ నిమిత్తం కస్టడీ తీసుకున్నామని రిమాండ్ కు తరలిస్తామని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు.

# తైయ్ బజార్ వేలాన్ని రద్దు చేసి అక్రమ వసూలను అపాలి.

## అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ డిమాండ్



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వనపర్తి మున్సిపాలిటీ తయ్ బజారు వేలంలో, వసూళ్లలో గోల్ మాల్ గత కొన్ని సంవత్సరాలుగా కొందరు వ్యక్తులు కొందరు ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై తక్కువ ధరకే వేలంలో కాంట్రాక్టు దక్కించుకొని చిరు వ్యాపారులపై దండేత్తి అధిక మొత్తంలో వసూలు చేసుకుంటున్నారు. అక్కడ మున్సిపాలిటీకి నష్టం చేకూరుస్తూ ప్రజలపై ఎక్కువ వసూలు చేస్తున్నారు. దీనిని అపాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ మున్సిపాలిటీలో అక్కడి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కౌన్సిల్ కు సూచించి, తయి బజార్ వసూళ్లను మాఫీ చేసి చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించారని.
కనుక వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ కల్పించుకొని వనపర్తి మున్సిపాలిటీలు తై బజారు వేలాన్ని, చిరు వ్యాపారులతో వసూళ్లను ఆపాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది.చాలా సంవత్సరాలుగా మున్సిపాలిటీలో తయిబజార్ వేలం తక్కువగా పాడుతూ , చిరు వ్యాపారులతో సంతలో అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ కొందరు మాఫియాగా తయారై మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని, అతి తక్కువ డబ్బులు మున్సిపాలిటీకి చెల్లిస్తూ బజార్లో చిరు వ్యాపారుల దగ్గర నిత్యం దౌర్జన్యంతో అధిక డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారనీ. పై బజారు కాంట్రాక్టర్లతో కొందరు ప్రజాప్రతినిధిలు కుమ్మక్కై తెలివిగా హరాజ్ ముందు కావాలని అపుతూ వారే తక్కువకు టెండర్లు వేస్తున్నారని, ఆ టెండర్లను కాన్సల్ చేసి ఆ డబ్బులు కూడా మున్సిపాలిటీయే భరించి, ఈ దోపిడిని ఆపాలని కోరుతున్నామనీ.
ఈ మధ్యనే మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఇది గమనించి మహబూబ్నగర్ పట్టణంలో తైయ్ బజార్ వేలాన్ని రద్దు చేయించి వసుళ్ళను కూడా ఆపే విధంగా చర్యలు తీసుకున్నారని అదే విధంగా వనపర్తిలో కూడా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులను రక్షించాలని ఐక్యవేదిక సూచిస్తూ డిమాండ్ చేస్తున్నది.ఇలాగైతే మున్సిపాలిటీ లోని జలగలను వారు చేసే ఆకృత్యాలను ఆపవచ్చని కోరారు .

# గద్వాల మెడికల్ కళాశాలను సందర్శించిన.నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి

**- జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య..**



అక్షర విజేత గద్వాల బ్యూరో

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ తో కలిసి నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి పనులను పరిశీలించి, అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు....పనుల పురోగతిపై మిగులు పనులకు, ఇంకా కళాశాలకు కావాలసిన మిగులు పనులకు కావాలసిన నిధుల పట్ల పూర్తి వివరాలు ఎంపి దృష్టికి తెలిపారు... ఈ సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందని మొదటి విడతగా ఎంబిబిఎస్ విద్యను అభ్యసించడానికి గాను 50 సీట్లు కేటాయించినట్లు అధికారులు ఎంపి మల్లు రవి, జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ కు తెలిపారు... కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి, గంజిపేట్ శంకర్, ఇసాక్ తదితరులు ఉన్నారు..

# రంగదాంపల్లి చౌరస్తాలోని కిరణ్ షాప్ పై పోలీసులు దాడి



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగదాంపల్లి చౌరస్తాలో పోతారం స్వామి, నివాసం రంగధాంపల్లి తన కిరాణా షాపులో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లాబుల్, అమ్ముచున్నాడని నమ్మదగిన సమాచారంపై త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బందితో కలిసి వెళ్లి పాన్ షాప్ లో తనిఖీలు చేయగా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో ప్యాకెట్లు విలువ 4,290/- వేల రూపాయల విలువ గలవి సీట్ చేసి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు

# ఘనంగా జాతీయ నులు పురుగుల నిర్మూలనా దినోత్సవం



అక్షర విజేత పిట్లం

జాతీయ నూలి పురుగుల దినోత్సవ సందర్భంగా సందర్భంగా పిట్లం మండల%శీ% లో ఆల్బెండలిస్ టాబ్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క టాబ్లెట్స్ వేసుకోవడం ద్వారా పిల్లలు నట్టల నివారణ జరుగుతుందనీ ముఖ్యముగా ఒక సంవత్సరము నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బంలైజ్ టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది పిట్ల మండలం మొత్తంలో 9887 మందికి టాబ్లెట్స్ పంపిణీ జరిగింది. ఎవరైతే ఇప్పుడు టాబ్లెట్స్ తీసుకోలేదు వారికి ఎం ఓ పి-యూపీ ప్రోగ్రాం ఈనెల 27వ తారీఖున తిరిగి మాత్రలు వేయబడుతుందనీ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం




అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో గురువారం ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం 70 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేస్తుందని తెలిపారు.
కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యం ఎంపీపీ రవళి వైస్ ఎంపీపీ రవి దొంగఆనందరెడ్డి,దారంఆదిరెడ్డి,
లక్ష్మారెడ్డి,లక్ష్మీనారాయణ,ఇమామ్,వంశి,తిరుపతి
రామాంజనేయులు,అనిల్,లక్ష్మణ్ పలువురు ముఖ్య నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



అక్షర విజేత నిజాంసాగర్%ఘ

%మాజీ హెూమ్ మంత్రి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సురేష్ షేట్కార్
హైదరాబాద్ లోని జానారెడ్డి స్వగృహంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ మాజీ హెూమ్ మంత్రి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిరు వారితో పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి పాల్గొన్నారు



# నులి పురుగుల నిర్మూలన.

**పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్..**



అక్షర విజేత జడ్చర్ల.
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన రోజు సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ పరిది లోగల 08 వ వార్డ్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల లో మరియు అంగవాడి కేంద్రాలల్లో మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి దోరేపల్లి లక్ష్మీ రవీందర్ చిన్నారులకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేయడం జరిగింది, మరియు పాఠ్య పుస్తకాలను, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్, ఆశవర్కర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్.. సునీల్ దత్



అక్షర విజేత ఎర్రుపాలెం:
ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. గురువారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ,పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఎస్సై వెంకటేష్ కు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రూల్స్ క్లారిటీ వుండాలని, ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచాలన్నారు.

# జుక్కల్ లో సిసి రోడ్లు ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా ఈరోజు బిచ్కుంద మండలం రాజోలు గ్రామంలో సిడిపి ఫండ్స్ తో సి. సి రోడ్డు పనులను ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే హనుమాన్ సిండే కు ఎన్నిసార్లు చెప్పిన ఇప్పటివరకూ రోడ్డు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ హయాంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో సిసి రోడ్ నిర్మాణానికి పూజ చేసి ప్రారంభించారు
అనంతరం ఎమ్మెల్యే గారి సమక్షంలో గ్రామ ఉప సర్పంచ్ హన్మంత్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు..

# పట్టణంలో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలి

## బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా ఆరు గ్యారంటీలు అని చెప్పి పదవిలోకి వచ్చి ఎలాంటి గ్యారంటీలు అమలు చేయడంలేదు. తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నెల లోపల రేషన్ కార్డులు అర్హులైన పేదలకు ఇస్తామమని రేషన్ కార్డు ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం అని చెప్పి బస్సుల సంఖ్య తగ్గించి మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చురాము ఆధ్వర్యంలో పట్టణంలో పట్టణంలో ఉన్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వనపర్తి ఆర్టీసి బస్టాండ్లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కూడా లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే కనీస సౌకర్యాలు మెరుగు పర్చాలి. నూతన మరుగుదొడ్లు నిర్మించాలి. బస్టాండ్లో గల షాపుల అద్దెలలో అక్రమాలు జరుగుతున్నందున విచారణ జరిపి సంబంధితలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నూతన రేషన్కార్డులు జారీ చేస్తామని హామి ఇచ్చారు. కానీ నేటివరకు ఇవ్వడంలేదు. వెంటనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలి. వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ భవనం మరమ్మత్తుల నిమిత్తం గత ప్రభుత్వ హాయంలో నిధులు మంజూరు అయినందున అట్టి మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలి. వనపర్తి పట్టణానికి సమీపంలో వున్న తిరుమలయ్య గుట్టపై గల తిరుమలస్వామి దేవాలయాన్ని అభివృద్ధి పరిచితే పర్యాటక కేంద్రంగా మార్చితే దీనితో చాలా మందికి జీవనోపాధితో పాటు పట్టణ ప్రజలకు ఆహ్లాదవాతావరణం అందించినట్లవుతుంది. ప్రధానమంత్రి (పి.యం. విశ్వకర్మ) చేతివృత్తుల వారికి ఋణాలు మంజూరుకై ఇదివరకే దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులకు ఎన్నికలు వచ్చినందున నిలిచిపోయిన ఋణాల మంజూరును వెంటనే మంజూరు చేయాలి. వనపర్తి పట్టణంలో డ్రైనేజీల మున్సిపాలిటి నిర్వహణ సరిగ్గా లేక చిన్న చిన్న వర్షాలకే డ్రైనేజీలు పొంగి పొర్లుతూ రోడ్లపై, వీధులలోకి వచ్చి మురుగువాసన వస్తు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే డ్రైనేజీలను సరిచేయాలి. వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పెరిగిపోయి కొత్తబస్టాండ్, పొట్టిశ్రీరాములు విగ్రహం దగ్గర తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నందున అక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. పట్టణంలో కొంత మంది యువకులు పెద్ద సౌండ్తో సైలెన్సర్స్ పెట్టుకుని త్రిబుల్ రైడింగ్తో పట్టణ ప్రధాన రోడ్లపై వేగంగా తిరుగుతున్నందున ట్రాఫిక్ పోలీసులు వెంటనే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి. పట్టణంలో పాతబస్టాండ్ సమీపంలో లక్షల రూపాయలు పోసి నిర్మించిన ఎన్.టి.ఆర్. లలిత కళాతోరణం ప్రక్కనే కనకదుర్గ వైన్స్ వున్నందున నిరుపయోగంగా వున్నది. అట్టి వైన్సు అక్కడినుండి మరోచోటకు తరలించి కళాతోరణం వినియోగంలోకి తేవాలి. పట్టణంలో రోడ్లపై, మురికికాలువపై బిర్యాని సెంటర్లు, ఫాస్టుఫుడ్ సెంటర్లు పెట్టి అపరిశుభ్రకరమైన ఆహారపదార్థాలను విక్రయిస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి కోరారు. అనంతరం నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బిజెపి మాజీ వైస్ చైర్మన్ బాసెట్టి శ్రీను వాసులు, మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, వనపర్తి జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా, రాష్ట్ర మహిళా మోర్చా బిజెపి మాజీ కౌన్సిలర్ జ్యోతి పద్మ, లక్ష్మి , వారణాసి కల్పన , వనపర్తి బిజెపి ప్రధాన కార్యదర్శి రాజేంద్ర సాగర్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, రవి, శివ, గోవిందు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాన్సువాడ లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి





అక్షర విజేత బాన్సువాడ
నియోజకవర్గ %శీ %కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని పరిశీలించిన పోచారం భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. విద్యార్థినుల సౌకర్యం కోసం నిర్మిస్తున్న టాయిలెట్స్ ను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలన్నారు.
అనంతరం విద్యార్థినుల కోసం తయారు చేస్తున్న మద్యాహ్న భోజనాన్ని పరిశీలించిన పోచారం విద్యార్థినులతో కాసేపు సంభాషించారు.
మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డి అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పోచారం గారి వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి మాజీ మంత్రి

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండలం లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి చేసిన తల్లిదండ్రులు అందరికీ ఎన్నో రోజుల నుంచి వేచి ఉన్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు 148 చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఒక మహేశ్వరం మండలంలోని 123 మందికి తుక్కుగూడలో 25 మందికి నేడు పంపిణీ చేయడం జరిగిందని.
అదేవిధంగా మహేశ్వరం మండలంలోని ఇప్పటివరకు 2500 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, ఎంపీపీ,సునీత ఆంధ్య నాయక్, మండల అధ్యక్షుడు రాజు నాయక్, డైరెక్టర్ పోల్కం బాలయ్య, ప్రభాకర్, ఆదిల్, నవీన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

అంతేకాకుండా ఎన్నికల కంటే ముందు ఒక హామీ ఇచ్చింది ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లక్ష రూపాయలు దానితోపాటు తులం బంగారం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు అట్టి హామీ అమల్లోకి తేలేదు కాబట్టి త్వరితగతిన అట్టి హామీని పూర్తి చేయవలసిన అవసరం ఎంతో ఉందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి గ్రామంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం



అక్షర విజేత నిజాంసాగర్
ఈరోజు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో హై స్కూల్ లో జాతీయ నులిపురుగుల నివారణ చర్యలు భాగంగా విద్యార్థులకు టాబ్లెట్స్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండలం గౌరవ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి మరియు డాక్టర్ సురేష్ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం ఉప సర్పంచ్ సుతార నరేష్ మాజీ మరియు మాజీ ఉప సర్పంచ్ మీరే రవీందర్ గ్రామ రైతుబంధు సిహెచ్ తిరుపతి అధ్యక్షులు డైరెక్టర్ బండి రాములు మూదం బాలరాజు గుడి చైర్మన్ బండి పోచన్న తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.2 కోట్ల వ్యయంతో కొత్త భవనం

### పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు





అక్షర విజేత, తాండూరు :
తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గురువారం తాండూరు నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.తాండూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు, ప్రహరిగోడ, మురుగు దొడ్లను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీఎంఆర్ గారు..పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామంలో గల తెలంగాణ మెడల్ స్కూల్ లో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించే సైన్స్ ల్యాబ్ కు శంకుస్థాపన చేశారు. పెద్దేముల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.27 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. పెద్దేముల్ మండలం మారెపల్లి గ్రామంలో రూ. 2.30 కోట్ల వ్యయంతో కేజీబీవీ స్కూల్ లో సైన్స్ ల్యాబ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదుల నిర్మాణ శంకుస్థాపన చేశారు. పెద్దెములు జడ్పిటిసి సభ్యులు ధారాసింగ్ వైస్ ఎంపీపీ ఎంపీపీ మధులత తో పాటు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసేట్లు చూడాలి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మందుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.తాండూరు మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆల్బెండజోల్ మెడిసిన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు టాబ్లెట్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా నులి పురుగుల నిర్మూలనకై మెడిసిన్ పంపిణీ చేయడం జరుగుతుందని,పిల్లల ఎదుగుదల కు ఈ మెడిసిన్ ఉపయెగపడుతుందని అన్నారు. నులిపురుగులు పిల్లల కడుపు లో ఉంటే పిల్లలు బలహీనంగా తయారవుతారు కావున పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసేట్లు చూడాలని వైద్యులకు సూచించారు.

## కే జీ బీ వి విద్యార్థునులకు నులిపురుగుల మందులు పంపిణీ



అక్షర విజేత ఎర్రుపాలెం:
జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా స్థానిక ఎర్రుపాలెం కస్తూర్బా గురుకుల బాలికల విద్యాలయంలో బనిగండ్లపాడు పీహెచ్ వైద్యులు,ఎస్ ఓ సరిత ఆధ్వర్యంలో గురువారం నులిపురుగుల మందులను విద్యార్థులచె మింగించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆరోగ్య వైద్య సహాయకులు జి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నులుపురుగులు వల్ల పిల్లల ఆరోగ్యం క్షీణించి రక్తహీనతతో అనారోగ్యం ఫాలో అవుతారని వాటి నిర్మూలనకు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రమేలు మింగించినచో నులిపురుగులు నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం యడల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేకత శ్రద్ధ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఓ సరిత, సూపర్వైజర్ జే వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయునీ లు,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన డాక్టర్ మల్లు రవి విజయోత్సవ ర్యాలీ: గద్వాల్



అక్షర విజేత గద్వాల బ్యూరో
జోగులంబ గద్వాల్ జడ్పీ చైర్మన్ మరియు గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో ఈరోజు ఎంపీగా గెలిచిన డాక్టర్ మల్లు రవి గారి విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగినదిపార్లమెంటు ఎన్నికలలో నాగర్‌కర్నూల్ ఎంపిగా మల్లు రవి గెలుపు పొంది మొట్టమొదటి సారిగా గద్వాల నియోజకవర్గానికి విచ్చేయుసిన సందర్భంగా మండల పరిధిలోని అనంతపురం స్టేజి వద్ద జెడ్పి చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గజ్జెమాలతో ఘన స్వాగతం పలికారు...అక్కడి నుంచి గద్వాల పట్టణానికి విజయోత్సవ ర్యాలీగా చేరుకుని,జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్,అంబేద్కర్, రాజీవ్ గాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...అనంతరం పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ కూడలిలో పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ :గత కల్వకుంట్ల కుటుంబ సభ్యుల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని,పది సంవత్సరాల పాటు పరిపాలించిన బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రచారం చేస్తున్నారని మల్లు రవి విమర్శించారు...బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ లను తుంగలో తొక్కింది వాస్తవం కాదని నిరుపించుకుంటారని సవాలు విసిరాడు....గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నావంతు కృషి ఉంటుందని, అభివృద్ధి చేయడానికి గద్వాల ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని, పార్లమెంటు ఎన్నికల సమయంలో నేను ఎంపిగా గెలిచి వెంటనే గద్వాల నియోజకవర్గని దత్తత తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మకు,ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దత్తత తీసుకొని ఈ ప్రాంతాన్నికి అని విధాలుగా అభివృద్ధిలో నా పాత్ర ఉంటుందని మల్లు రవి పేర్కొన్నారు..
జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. ప్రగతి భవన్ ను జ్యోతిరావు పూలే ప్రజా భవన్ చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చి పథకాలో అక్రమంగా మంత్రులు, ఎమ్మెల్యేలు,వారి నాయకుల సంపదకే సరిపోయిందని సరితమ్మ అన్నారు... కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు,కార్యకర్త గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్న విషయం ప్రజలందరికీ సంక్షేమం అదేవిధంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సరితమ్మ పిలుపునిచ్చారు...ప్రస్తుతం మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, గృహాజ్యోతి పథకం క్రింద ఇంటికి ఉచిత కరెంటు,ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు..మిగిలిన హామీలు కుడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని, ఎన్నికల కోడ్ వలన కొన్ని అమలు కాలేదని,బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వపై అపోహలు తీసుకొచ్చే ప్రయత్నాలను తిప్పి కొడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావడానికి కార్యచరణ రూపొందించుకొని గ్రామాలలో పార్టీ నాయకులు పని చేయాలని సరితమ్మ పిలుపునిచ్చారు...
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్,మాజీ కన్స్మర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ అన్న,ధరూర్ మండల జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి,మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, ఓబిసి అధ్యక్షుడు నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, అమరావాయి కృష్ణారెడ్డి, మధుసూదన్ బాబు,గట్టు సత్యనారాయణ,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు

## ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం



అక్షర విజేత బాన్సువాడ నియోజకవర్గనస్రుల్లాబాద్ గురువారం మండల్ కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లలకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని 1-19 సంవత్సరాల వయసు గల చిన్నారులకు, విద్యార్థులకు యందు ఏర్పడు చేయబడినది . జాతీయ నులి పురుగుల నిర్మాల కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లీలావతి మాట్లాడుతూ... నూలు పురుగుల వలన జరిగే నష్టాలను తెలియపరుస్తూ వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. నులి పురుగుల పిల్లలకు సోకే దీని ద్వారా కడుపు నొప్పు నూలి పురుగుల మన యొక్క పేగు గోడలకు అంటుకొని చిన్నపిల్లలకు తిండి జీర్ణం కాకుండా రక్తహీనతలు మరియు విపరీతమైన కడుపునొప్పి వాంతులు విరోచనాలు కలిగి పిల్లలను ఆరోగ్యంగా ఉంచుతుంది ఈ విధంగా నులిపురుగులను పిల్లలకు చూపకుండా వేడివేడి అన్నము ఇంటి చుట్టు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు . విద్యార్థులకుటాబ్లెట్లు వేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి ఎంపీ ఓ రాము ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ గునిగరి హనుమాన్లు ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం



అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అధ్యక్షతన ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ (ఇంజినీరింగ్), ఇరిగేషన్, విద్యుత్ శాఖ, డి ఆర్ డి ఓ, రెవెన్యూ, ఆర్టీసీ, %ఐషీ% అంగన్వాడి శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు

**పంచాయతీ రాజ్**
నియోజకవర్గంలో వివిధ నిధుల ద్వారా జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలి. ఎల్లారెడ్డి పట్టణంలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూం ఇండ్లను తొందరగా పూర్తి చేసి లబ్ది దారులకు అందచేయాలి అన్నారు. గ్రామాల్లో పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో ఎలాంటి ఇబ్బంది ఉన్న ఎమ్మెల్యే గారికి దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ ఉద్యోగుల కొరత ఉన్నందున ఆ ఖాళీలను భర్తీ చేయాలనీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే కి తెలిపారు.

**ఇరిగేషన్**
వర్షాకాలం ప్రారంభమవుతున్నందున చెరువులు, తూముల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో అవసరమున్న చేక్ డ్యామ్ లు ప్రతిపాధనాలు పంపాలి. అలాగే నియోజకవర్గం లో కాళేశ్వరం 22 ప్యాకెజీ పై ప్రక్షాళన చేసారు. ఎంత వరకు రైతులకు లబ్ది చేకూరుతుంది, ఎన్ని ఎకరాలకు నీరు అందుతుంది, ప్యాకేజీ కి అవసరం ఉన్న నిధులపై చర్చించడం జరిగింది. పోచారం ప్రాజెక్ట్ సుందరీకరణ, పూడిక తీత అంశాలపై అధికారులతో సమీక్ష చేసారు.

**విద్యుత్ శాఖ**
విద్యుత్ శాఖ పై వస్తున్న పిర్యాదుల పట్ల అధికారులపై ఎమ్మెల్యే గారు ఆగ్రహం వ్యక్తం చేసారు. గ్రామాలలో ఒక్క క్షణం కూడా పవర్ కట్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన గౌరారం సబ్ స్టేషన్ నిర్మాణ పనులను ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రారంభించాలని ఆదేశించారు. నియోజకవర్గంలో గ్రామాలలో గృహాలపై ఉన్న 11 కెవి విద్యుత్ లైన్లను తొలగించే విధంగా

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం - తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

అక్షర విజేత, తాండూర్ :
తాండూరు నియోజకవర్గం పరిధిలోని యాలాల్ మండలానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ. 80,09,280 విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాల ఆడపిల్లల పెండ్లి ఖర్చు భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేదింటి ఆడబిడ్డ మేడలో బంగారం ఉండాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం త్వరలో తౌలం బంగారం కూడా ఇస్తుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో బెజ్జంకి మండలవాసి మృతి

అక్షర విజేత:చిగురుమామిడి:
చిగురుమామిడి మండలంలోని ముది మాణిక్యం స్టేజి సమీపంలో బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిస నీలాంబర రెడ్డి (38) బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిస నీలాంబర రెడ్డి అనే వ్యక్తి బుధవారం రాత్రి 11 గంటలకు కోహెడ నుండి ఇందుర్తి, ముదిమాణిక్యం రోడ్‌లో సిఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణిస్తున్న క్రమంలో ముదిమాణిక్యం స్టేజి సమీపంలో కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతిని భార్య ముక్కిస అనూష (26) చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై బండి రాజేష్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడు ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిసింది.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,

/